నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
ఆదివారం 7 మే 2023



వరి ధాన్యం నాణ్యతతో కొనుగోలు చేయాలి

నవతెలంగాణ -మిడ్జిల్

వరి ధాన్యం నాణ్యత ప్రమాణాలు పాటించి కొనుగోలు చేయాలని వ్యవసాయ జిల్లా అధికారి వెంకటేష్ అధికారులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ దగ్గర ఉన్నా వరికొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మండలాధికారి సిద్ధార్థతో కలిసి పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాణ్యత ప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని కొనుగోలు జరగాలని సూచించారు..రానున్న 2-3 రోజులో వర్షసూచన ఉన్నందున రైతులు కోసిన పంటను టార్పాలిన్లు కప్పుకొని జాగ్రత్త వరి ధాన్యాన్ని చేసుకోవాలని సూచించారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట తడిసిపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు . రైతులు ఎవరు కూడా ధైర్య పడవద్దని ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో విస్తారణ అధికారి భగత్ రైతులు తదితరులు ఉన్నారు .

అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత



బాలానగర్ : రాజాపూర్ మండలంలోని కల్లేపల్లి గ్రామపంచాయతీలోని బచ్చిరెడ్డి కుంటా తండకు చెందిన కాట్రవత్ పాండు(25) శనివారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతికి సంతాపం ప్రకటించి, అంత్యక్రియలకు ఆర్థిక సాయంగా పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రఘునందన్, చందర్ నాయక్, బండ శ్రీను, తరసింగ్, వాచ్య, పాండు, శ్రీను, నరేష్, పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

యాసంగికి గడ్డుకాలం

- అకాల వర్షాలకు రైతన్నలు కుదేలు
- దెబ్బతిన్న వరి, మామిడి, మొక్కజొన్న పంటలు
- కొల్లాపూర్ బేనేషాన్‌కు తీరని నష్టం
- ఆందోళనలో అన్నదాతలు



యాసంగి పంట ఒక పూట వంట అన్న మాట ఎందుకు అన్నారో తెలియదు కాని ఇప్పుడు అక్షరాల ఆమాట నిజం అవుతోంది. ఒక వైపు ఈదురు గాలులు, భారీ వర్షాలు మరో వైపు వడగండ్ల వానలు రైతులను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.మంగళ, బుధవారాలో కురిసిన వర్షాలకు ఉమ్మడి జిల్లాలో భారీ నష్టం వాటిల్లింది.ఖరీఫ్‌లో జరిగిన నష్టం నుంచి బయట పడటానికి యాసంగిలో సాగు చేసిన పంటలు ఈ విధంగా కళ్లముందే ఒరిగిపోతుంటే... విలవిల్లాడుతున్నారు.తక్షణం జరిగిన నష్టం పరిశీలించి వెంటనే పరిహారం చెల్లించాలని రైతు సంఘాల నాయకులు కోరారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో భారీ నష్టం వాటిల్లింది.ఖరీఫ్‌లో జరిగిన నష్టం నుంచి బయట పడటానికి యాసంగిలో సాగు చేసిన పంటలు ఈ విధంగా కళ్లముందే ఒరిగి పోతుంటే.. .విలవిల్లాడుతున్నారు ఆకాశం మేఘా వృతం అయ్యిందంటే చాలు రైతులు బెంబేలెత్తిపోతున్నారు. వర్షాలు వస్తే.. జరిగే నష్టం మాటల్లో చెప్పలేనివి కాదు. ముఖ్యంగా వరి,మామిడి పంటలు చేతికి వచ్చే దశలో ఉన్నాయి. ప్రధానంగా వరి పంట చేతికి వచ్చే దశలో ఉంది. తడితప్పి కోత దశలో ఉన్నాయి. ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు వరిపంట నేలమట్టమయ్యే అవకాశాలున్నాయి. ముఖ్యంగా దేవరకద్ర, పెద్దకొత్తపల్లి మండలాల పరిధిలో భారీగా వర్షాలు కురిసి వరికి తీవ్ర నష్టం వాటిల్లింది. కోయిల్‌సాగర్, జూరాల, కెఎల్ఐతో పాటు ఇతర రిజర్వాయర్ల పరిధిలో సాగు చేసిన వరి పంటలు భారీగా దెబ్బతిన్నాయి. రైతు సంఘాల అంచానాల ప్రకారం లక్ష ఎకరాలకు పైగా వరి పంట నష్టం జరిగినట్లు తెలుస్తోంది. జూరాల పరిధిలో ఉండే రవీందర్‌రెడ్డి తన ఏడు ఎకరాలలో వరి పంటను సాగు చేశారు.అదే గ్రామంలో లక్ష్మయ్య ఐదు ఎకరాలలో వరిసాగు చేయగా అధిక వర్షాలకు పంట పూర్తిగా నెలమట్టమయ్యింది. వీరికి సుమారు 12లక్షలకు పైగానే నష్టం వాటిల్లిందని రైతులు చెబుతున్నారు.ప్రభుత్వం వెంటనే సహకరించకపోతే మాకు చావే శరణ్యమని వారు తెలిపారు. కొల్లాపూర్,పెద్దకొత్తపల్లి, అచ్చంపేట, పెంట్లవెల్లి, చిన్నంబావి పరిధిలో మామిడి తోటలున్నాయి. ఈ సారి మామిడి 80 శాతం దిగుబడి తగ్గింది. వచ్చే 20 శాతం మామిడి దిగుబడిపై అకాల వర్షాలు, ఈదురు గాలులతో కౌలు రైతుల్లో నీలి నీడలు కమ్ముకున్నాయి. మామిడి సాగులో ఎక్కువ మంది కౌలు రైతులే ఉన్నారు. ప్రకృతి వైపరిత్యాల వల్ల జరిగే నష్టానికి కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం అందడంలేదు. కొల్లాపూర్ మండల పరిధిలో జలకం బాలమ్మ ఆరు ఎకరాలలో మామిడి పంటను సాగు చేశారు. ఈసారి 80 శాతానికి దిగుబడి తగ్గిపోయింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మిగితా 20 శాతం సైతం నేలమట్టమైంది.అదే మండలానికి చెందిన నక్క బుచ్చన్న ఆరు ఎకరాలలో మామిడి పంటను సాగు చేశారు. అధిక వర్షాల వల్ల పూర్తిగా దెబ్బతిన్నది. పెట్టుబడి సైతం మీద పడుతోందని రైతు కుటుంబాలు తెలిపారు. నష్టానికి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని పలు రైతు సంఘాల నాయకులు కోరారు.

మాకు మరణమే శరణ్యం

నాకు ఆరు ఎకరాలలో వరి పంటను సాగు చేశాను అధిక వర్షాలతో వరి పంట మొత్తం నష్టం జరిగింది. వరి కోతలో మరింత గింజ రాలే అవకాశాలున్నాయి. ప్రభుత్వం నుండి సహకారం అందేలా చూడాలి. లేనిచో మాకు మరణమే శరణ్యం.

లక్ష్మయ్య, రైతు జూరాల , గద్వాల జిల్లా

నివేదిక అందగానే ప్రభుత్వానికి నివేదిస్తాం

అకాల వర్షాలకు సంబంధించిన సమాచారం ఇంకా రావాల్సి ఉంది. ఇప్పటివరకు 40 ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు తెలుస్తోంది.మా సిబ్బంది అదే పనిలో ఉన్నారు.నష్టం మరింత పెరిగే అవకాశాలున్నాయి. మరో రెండు రోజుల్లో సమాచారం రాగానే రైతులకు పరిహారం విషయంలో ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం.

వెంకటేశ్వర్లు,
జిల్లా వ్యవసాయ అధికారి, నాగర్‌కర్నూల్ జిల్లా

అక్రమ అరెస్టులకు సీపీఐ(ఎం) ఖండన



నవతెలంగాణ - మహబూబ్ నగర్

పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ మహబూబ్‌నగర్ పర్యటన పురస్కరించుకొని శనివారం అర్ధరాత్రి సీపీఐ(ఎం) కార్యకర్తలు, నాయకులను అక్రమ అరెస్టులకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు ఒక ప్రకటనలో తీవ్రంగా ప్రభుత్వ వైఖరిని ఖండించారు శుక్రవారం అర్ధరాత్రి 12 గంటలకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి ,సీపీఐ(ఎం) కార్యకర్తలు మొగిలి ,మణికంఠ, రాము లను రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారని తెలిపారు. మరియు రూరల్ పోలీస్ స్టేషన్లో భాను ప్రకాష్ ,ఆంజనేయులు అర్ధరాత్రి దొంగలను అరెస్టు చేసినట్లుగా ఇండ్లపై పడి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజా సమస్యలను మంత్రికి వివరిస్తామని ముందుగానే అధికారులను కోరిన అపాయింట్మెంట్ ఇవ్వలేదని. ఐనా తాము ఎలాంటి నిరసనలు చేపట్టడం లేదని తెలిపిన అక్రమంగా అరెస్టు చేసి రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు.

బాలానగర్. : రాజాపూర్ మండల పరిధిలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులను పోలీసులు శనివారం ఉదయం అరెస్టు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా పర్యటనకు వస్తున్న కేటీఆర్ ముందస్తు కాంగ్రెస్ లీడర్‌ను అరెస్టు చేశారు. రాజపూర్ పిఎస్‌లో అరెస్టు అయినవాళ్లు ముదిరెడ్డిపల్లి కోస్గిమల్లేష్ ,ఎదిర శేఖర్ గౌడ్ ,కారురూ శ్రీనివాస్ గౌడ్ ,కంచనపల్లి ఆంజనేయులులను అరెస్ట్ చేశారు.

ప్రజాస్వామ్యంలో పత్రికలే కీలకం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు, అధ్యయన వేదిక కన్వీనర్ ఏపీ మల్లయ్య



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజాస్వామ్య దేశాలలో పత్రికలు కేలకంగా పనిచేస్తాయి. ముఖ్యంగా వామపక్ష భావజాలం కలిగిన నవ తెలంగాణ వంటి పత్రికలు అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుంటాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు, సీనియర్ ఉపాధ్యాయ నాయకులు అధ్యయన వేదిక కన్వీనర్ ఏపీ మల్లయ్య అన్నారు. నవతెలంగాణ విస్తృతస్థాయి సమావేశం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏపీ మల్లయ్య ,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ... మనువాదాన్ని తెరపైకి తెచ్చి భారత రాజ్యాంగానికి విఘాతం కలిగించే విధంగా కేంద్రం వ్యవహరిస్తుందన్నారు.బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి వదిలి పెట్టుబడిదారులయిన ఆదానీ అంబానీల కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. ప్రజల చేతిలో పత్రికలు ఒక ఆయుధంగా ఉండాలని ఆయన అన్నారు. అంతర్జాతీయ విపత్తుగా మారిన కరోనా సమయంలో బడుగు బలహీన వర్గాలు సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతే ప్రముఖ పారిశ్రామికవేత్త ఆదాని ఆస్తులు 12 లక్షల 50 వేల కోట్లకు ఎలా పెరిగాయని ఆయన ప్రశ్నించారు. పెట్టుబడిదారీ దేశాల మధ్య సోషలిస్టు దేశాల మధ్య వైరుధ్యాలు ఉన్న మాట నిజమేనన్నారు. సోషలిస్టు దేశాల విషయంలో మనం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ఆ దేశాలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని గుర్తు చేశారు. కేంద్రంలో అధికారం వెలగబెడుతున్న బిజెపి ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తుందన్నారు. లౌకిక తత్వం ఆర్థిక పరిస్థితులు సామాజిక న్యాయం ఫెడరలిజంపై కేంద్రం ఉక్కు పాదం మోపడం దుర్మార్గమన్నారు. సమావేశంలో కార్యదర్శి వర్గ సభ్యులు ఆంజనేయులు, సి ఆంజనేయులు, నవ తెలంగాణ మహబూబ్‌నగర్ రీజియన్ మేనేజర్ కార్తీక్, జిల్లా ప్రతినిధి ఏ పరిపూర్ణం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు రోజు కూలి రూ. 600 ఇవ్వాలి

జడ్చర్ల : ఉపాధి కూలీలకు రోజుకు కనీస కూలి కింద 600 రూపాయలను ప్రభుత్వం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పోలే జగన్ డిమాండ్ చేశారు. మే 8 న జడ్చర్ల ఎంపీడీవో కార్యాలయం దగ్గర ధర్నా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.కూలీలా డిమాండ్ల పరిష్కారం కోసం మే 8న ధర్నా నిర్వహిస్తున్నామన్నారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్ ,మండల అధ్యక్ష కార్యదర్శులు జి ఆండాలు, పి సాయిలు, ఉపాధ్యక్షులు బి జయరాం ఉన్నారు.

15 రోజులపాటు వెండి ఆభరణాల ప్రదర్శన

- మల్ల బాద్ షోరూం మేనేజర్ ఇమ్రాన్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని గోల్డ్ అండ్ డైమండ్ షోరూమ్ 15 రోజులపాటు వెండి ఆభరణాల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు బ్రాంచ్ మేనేజర్ ఇమ్రాన్ తెలిపారు. శనివారం బ్రాంచ్ లో విలేకరులతో మాట్లాడుతూ వినియోగదారులకు అతి తక్కువ ధరలతో నాణ్యమైన వెండి ఆభరణాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. నేటి నుండి ఈనెల 14వ తేదీ వరకు ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ సమయంలో కొనుగోలు చేసిన వినియోగదారులకు ప్రతి 5 వేల కొనుగోలుపై 500 తగ్గింపు ధర కల్పిస్తున్నామన్నారు. మల్లా పార్క్ గోల్డ్ అండ్ డైమండ్ సంస్థ ఎన్నో ఏళ్లగా వినియోగదారుల మనలను పొందుతూ నిబంధనలతో పని చేస్తున్నామని తెలిపారు. వినియోగదారులకు ఈ ప్రదర్శనలు 10 ఖచ్చితమైన వాగ్దానాలు అందిస్తున్నామన్నారు. నాణ్యత బరువు వంటివి ఈ ప్రదర్శన ముఖ్యంగా ఉంటాయని తెలిపారు. ఇండియా సింగపూర్ దేశాలలో 300 బ్రాంచీలు ఏర్పాటు చేసి వినియోగదారుల పొందుతున్నామని తెలిపారు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలోని గోల్డ్ మరియు డైమండ్స్ కొనుగోలు చేసేవారు ఈ ప్రదర్శనలు వెండి ఆభరణాలు చేసుకోవాలని తెలిపారు. సమావేశంలో బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న జేపీఎస్‌ల వినూత్న నిరసన



గండీడ్ : జూనియర్ పంచా యతీ కార్యదర్శులను క్రమ బద్ధీకరిం చాలంటూ ప్రతిరోజు వినూత్న నిరసన కార్యక్రమాలు చేపడు తున్నారు. శని వారం మండల పరిషత్ కార్యాల యాన్ని శుభ్రపరుస్తూ. ప్లకార్డులను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి మండల పంచాయతీ కార్యదర్శులు రమేష్,రాఘవేందర్ రెడ్డి,శోభ, మంగమ్మ, సంజీవరెడ్డి,ఖలీమ్ పాల్గొన్నారు.

హన్వాడ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల పిలుపుమేరకు శనివారం శ్రమదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో వంశీ రాఘవేందర్, రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జడ్చర్ల : రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె శనివారానికి 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు జడ్చర్ల మండల పరిషత్ కార్యాలయం ముందు రంగవల్లులతో అలంకరించి తమ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వేణుగోపాల్, శ్రీకాంత్, అభిలాష్,ఉదయ్,శివ, శ్రీను నాయక్, నవీన్,రామకిష్టప్ప, శేఖర్ ,స్వాతి,మౌనిక,సౌమ్య,సత్యమ్మ పాల్గొన్నారు.

మిడ్జిల్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులును ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని వారు చేస్తున్న సమ్మె న్యాయమైనదని అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు బుచ్చయ్య, వెంకటయ్య అన్నారు. మండల కేంద్రంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శుల 10వ రోజు నిరవదిక సమ్మెలో భాగంగా పంచాయితీ కార్యదర్శులుకు సమ్మెలో పాల్గొని మద్దతు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు ఇమ్రాన్, పంచాయతీ కార్యదర్శిలు ,నరేష్, అర్షద్,సుదర్శన్,మధుకుమార్, లాలు, వెంకటేష్,జ్యోతి,విజయ, కృష్ణవేణి,ప్రీతి,శైలజ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

పుకార్లు పుట్టించి అభివృద్ధిని అడ్డుకోవద్దు

- కుల, మత పిచ్చి వద్దు అభివృద్ధి ముద్దు
  రాష్ట ఐటీ పురపాల శాఖ మంత్రి బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు
- వ్యక్తిగత విమర్శలతో అడ్డువస్తే అంతు చూస్తా
- అబద్ధాలు చెప్పను అభివృద్ధి మీ కళ్ళ ముందే : రాష్ట మున్సిపల్ ఎక్సైజ్ క్రీడలు సాంస్కతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

వలసలు కరువు జిల్లగా పేరుగాంచిన పాల మూరు జిల్లాకు వరస కట్టి వస్తున్న పరిశ్రమలపై తప్పుడు ప్రచారంతో పుకార్లు పుట్టించి అభివృద్ధిని అడ్డుకోవద్దని ప్రతిపక్షాలను పర్యావరణవేతలను రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు కోరారు. శనివారం అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన ప్రారంభోత్సవంలో భాగంగా మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో పర్యటించారు. ముందుగా దివిటిపల్లి ఐటి కారిడార్లు అమర్‌రాజ్య ఫ్యాక్టరీ కంపెనీకి శంకుస్థాపన చేశారు. శిల్పారామం రోడ్లు భవనాల శాఖ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, ఒకటవ పోలీస్ స్టేషన్, చౌరస్తా శిల్పారామం ప్రారంభించారు. బాలురాజ్ జూనియర్ కళాశాల మైదానంలో స్థానిక మంత్రి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ 50 ఏళ్లుగా ఆంధ్ర పాలకుల పాలనలో తెలంగాణ ప్రాంతం నిర్లక్ష్యానికి గురి అయిందని వారు అన్నారు. అందులో పాలమూరు జిల్లా కూడా ఉందని తెలిపారు. దివిటీ పల్లిలో ఏర్పాటు చేసిన ఐటీ కారిడారులు ఇప్పటికే 8 పరిశ్రమలకు అనుమతి వచ్చిందని తెలిపారు. ఒక్క అమరరాజా కంపెనీలోని ప్రత్యక్షంగా పదివేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. ఈ పరిశ్రమపై అభివృద్ధి నిరోధకులు తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్నారని అన్నారు. ఈ పరిశ్రమ కాలుష్య రహిత పరిశ్రమ అనేవారు. ఈ పరిశ్రమపై ఏమైనా అనుమానాలు ఉంటే వారందరికీ మేమే ప్రత్యక్షంగా బస్సులు ఏర్పాటు చేస్తామని జన్ ధన్ ఖాతాలు తెరిచి ప్రతి అకౌంట్లో 15 లక్షలు ఇస్తామని చెప్పిన మాటలు నేటికీ ఎందుకు నెరవేరలేదని వారు మోడీని ప్రశ్నించారు. మా అక్కలు అమ్మలు కుటుంబ అవసరాల కోసం పోపు డబ్బాలో దాచుకున్న డబ్బులను దోచుకొని ఈ దేశంలోని ఆదాని కంపెనీని దేశంలో అగ్రగామలో నిలిపేందుకు మోడీ కృషి చేశారని వారు ఆరోపించారు. దొంగలకు కొత్తసు పలుకుతూ అభివృద్ధిని అడ్డుకుంటూ కులం పేరుతో మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతున్న బిజెపి పార్టీ ఈ ప్రాంతంలోకి ప్రవేశించకుండా ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని కోరారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వని బిజెపి ప్రభుత్వం ఓట్లు అడిగే హక్కు లేదని వారు అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో ఐదు ఏళ్లు అధికారంలో ఉండి అభివృద్ధి చేయని బిజెపి ప్రభుత్వం నేడు దేవుడు పేరుతో మరోసారి ప్రజలను మోసం చేసే ప్రచారం కొనసాగిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిని ప్రజలే తరిమి కొడతారని అన్నారు. ఒక్క పాలమూరు జిల్లాలోని 2014 ముందు తర్వాత జరుగుతున్న అభివృద్ధిని ప్రజలందరూ గమని ంచాలని కేసీఆర్ అంటే నీళ్లు వ్యవసాయం రైతులు అన్న మాటలు ఒక్కసారి గుర్తు చేసుకోవాలని తెలిపారు. కృష్ణ గోదావరి నదుల నుండి నీటిని ఎత్తిపోస్తూ తెలంగాణ వ్యాప్తంగా బీడు భూములను పచ్చగా మార్చిన ఘనత కేసిఆర్ కి దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ అంటే భారతీయ రాష్ట్ర రైతు సమితి అని వారు గుర్తు చేశారు. ఈ రాష్ట్రంలో ఒక్కసారి ఛాన్స్ ఇవ్వాలంటూ పగటి వేషాలు వేసుకొని ప్రజల దగ్గరికి వస్తున్న కాంగ్రెస్ సన్యాసులకు ఒక విషయం గుర్తు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.నిరుద్యోగ మార్చి సైరన్ అంటూ ప్రజల ముందుకు వస్తున్న కాంగ్రెస్ బిజెపి నాయకుల వేషాలను చూసి నమ్మవద్దని అన్ని కులాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కేసీఆర్ పాలన చూసి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. పసిడి పంటలతో పల్లె సీమలు వ్యవసాయ భూములు కలకలాడుతూ మండు టెండల్లో కూడా చెరువులు మొత్తం దుంకుతుంటే ఇది కాదా అభివృద్ధి అంటూ వారు వెంగ్రస్త్రాలు చేశారు.

మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 2014 ముందు త్రాగడానికి మంచి నీళ్ల ఏడు రోజులకు ఒకసారి వచ్చేయని అలాంటిది నేడు ఈ పట్టణం ప్రతిరోజు ప్రతి ఇంటికి నీళ్ల అందిస్తున్నామన్నారు. మురికి చెట్లు కంపు కొడుతున్న డ్రైనేజీలు కాదు నేడు పాలమూరు అంటే ఒక శిల్పారామం ఒక కళాభారతి విశాలమైన రోడ్లు పోటీపడి ముందుకు వస్తున్న పరిశ్రమల స్థాపన అనే వారు అన్నారు. నాపై నా కుటుంబ సభ్యులపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ బిజెపి నాయకుల్లారా నోరు అదుపు పెట్టుకోకపోతే మీ అంతు చూస్తానంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.నా జీవితాన్ని మొత్తం ధార పోసి అయిన పాలమూరు జిల్లా అభివృద్ధి రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నా నన్నారు. ఈ బహిరంగ సభలో జడ్చర్ల శాసన సభ్యులు లక్ష్మారెడ్డి,దేవరకద్ర శాసనసభ్యులు ఆలా వెంకటేశ్వర్ రెడ్డి, కల్వకుర్తి శాసనసభ్యులు జయపాల్ యాదవ్, శాసనమండలి సభ్యులు గోరంటి వెంకన్న ,జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, కొడంగల్ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షులు నిజాం పాషా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్గౌడ్ మున్సిపల్ చైర్మన్ కోరముని నర్సింలు కూడా చైర్మన్ గంజి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ఊట్కూర్ : ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న కూలీలకు పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని, రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని ఏఐపీకేఎంఎస్ ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం కేఎంఎస్ జిల్లా నాయకులు కనకరాయుడు మండల నాయకులు చంద్రములు ఇప్ప నాయకుడు సుందరి వెంకటేష్ గ్రామ మేటి లు గాదం బాబు గాదమెల్లప్ప డిమాండ్ చేశారు. శనివారం మండలం పులిమామిడి గ్రామంలో ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న క్షేత్రస్థాయిలోకి వెళ్లి పనులు కూలీల పరిస్థితులను గురించి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూలీలందరూ తమకు రావలసిన వేతనాలు కనీస సౌకర్యాలు పనిముట్లు తాగునీరు కల్పించబడలేదన్నారు. రామలింగప్ప గుట్టకు వాలు కట్టలు చెట్లకు గుంతలు తవ్వడం వంటి పనులను ఐదు నెలలుగా చేస్తున్న ఇప్పటికీ కూలీని చెల్లించలేదన్నారు. కూలీల డిమాండ్ సాధన కోసం 15వ తేదీ మండల కేంద్రాలు మన కలెక్టరేట్లో ధర్నాలు ఆందోళనలు చేయుటకై సిద్ధంవ్వాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డి నరహరి చింతం రమేష్ కుమ్మరి శైలు,సత్తెమ్మ, తిరుమలమ్మ, గాదం తిమ్మప్ప, గ్రామ ఉపాధి హామీ కూలీలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజాసేవ చేయడమే లక్ష్యం

- నాణ్యమైన విద్యను అందించడం కోసమే పాఠశాలల నిర్మాణం
- ఎమ్మెల్సీగా ఇప్పటికే అనేక పథకాలకు శ్రీకారం
- ఎమ్మెల్యేగా గెలిస్తే నియోజకవర్గం రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతా
- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

విద్యతో పాటు విస్తృత ప్రజాసేవ చేయాలన్న తపన ఉంది. అందుకే రాజకీయ పదవుల్లో ఉంటే ప్రజాసేవ చేసే అవకాశముంది.మనిషి ఎదగడానికి విద్యనే ప్రమాణికమని చెప్పవచ్చు. మనకు విద్య ఉంటే అన్నీ ఉన్నట్టే. విద్యావంతుడు కాకపోతే కోట్ల రూపాయలు ఉన్నా లేనట్లే. అందుకే మొదట నుంచి విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసమే తపించాను. బ్రిలియంట్ విద్యాసంస్థల ద్వారా ఉన్నత ఇంటర్, డిగ్రీ ,ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటుచేసి నాణ్యమైన విద్యను గ్రామాలకు అందేలా ప్రయత్నించాను.ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత ఏకలవ్య పాఠశాలతో పాటు గురుకుల పాఠశాలలు ఈ ప్రాంతానికి వచ్చేలా చేశాను. ఎమ్మెల్యేగా ఈ ప్రాంత ప్రజలు గెలిపిస్తే విద్యారంగాన్ని సామాన్యునికి దరిచేర్చేలా చేస్తాను. రాష్ట్రంలోనే కల్వకుర్తి నియోజకవర్గంను ఒక రోల్‌మోడల్‌గా తీర్చిదిద్ది అగ్రస్థానంలో నిలబెడతానని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం విషయంలో నవ తెలంగాణతో ఆయన ముఖముఖీ.

నవతెలగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



నవతెలంగాణ : మీ విద్యా విధానం ఎలా కొనసాగింది ?

ఎమ్మెల్సీ : నేను 5వ తరగతి వరకు మా సొంత ఊరైనా ఖానాపూర్‌లోనే చదివాను. ఆరు ఏడు ఎనిమిది తరగతులను జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల చుక్కాపూర్‌లో చదివాను. ఇంటర్ ప్రభుత్వ పాఠశాల షాద్‌నగర్‌లో పూర్తి చేశాను. మెకానికల్ ఇంజనీరింగ్‌ను బాంబేలో చదివాను. వినాయక యునివర్సిటీలో ఎంటెక్ పూర్తి చేశాను.

నవతెలంగాణ : విద్యారంగంలో మార్పులు రావడానికి మీరు ఎటువంటి ప్రయత్నాలు చేశారు ?

ఎమ్మెల్సీ : పదో తరగతి లోపు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి బ్రిలియంట్ పాఠశాలను ప్రారంభించాను. మొదట ఆరు 10 ఇంటర్ స్థాయిలో బ్రిలియంట్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యాబుద్ధులు చెప్పేలా ప్రయత్నం చేశాను. ఆ తర్వాత హైదరాబాద్ ఆమన్‌గల్ పట్టణాలలో జూనియర్ కళాశాలను ప్రారంభించాను. జూనియర్ డిగ్రీ కళాశాలలను మా తండ్రిగారైన కసిరెడ్డి దుర్గారెడ్డి మెమోరియల్ కళాశాల పేరుతో ప్రారంభించాను. ఆ తర్వాత ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలను రామోజీ ఫిలింసిటీ అబ్దుల్లాపూర్‌లో ప్రారంభించాను.

నవతెలంగాణ : పాఠశాలలను ప్రారంభించడానికి మీకు ప్రేరణ ఎవరు ?

ఎమ్మెల్సీ : నేను చదువుకుంటున్న సమయంలో ఇక్కడ ఆశించిన స్థాయిలో పాఠశాలలు గాని, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు లేకుండేవి. దీంతో సామాన్య మధ్యతరగతి కుటుంబాలు ఉన్నతవిద్యకు దూరంగా ఉండేవారు. అందుకే ఆమనగల్, కల్వకుర్తి, అచ్చంపేట,నాగర్‌కర్నూల్,వంటి పట్టణాల పరిధిలో పాఠశాలలను నెలకొల్పాను. కొన్ని పాఠశాలలను నడిపిస్తున్నాను.

నవతెలంగాణ : మీరు ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత విద్యారంగ సమస్యల పరిష్కారంతోపాటు ఇతర సమస్యలు ఎటువంటి సమస్యలు పరిష్కారం చేశారు ?

ఎమ్మెల్సీ : ఎమ్మెల్యే అయినా ఎమ్మెల్సీ అయిన ఈ నియోజకవర్గంలో కొన్ని మౌలిక సమస్యలు పరిష్కారం కావాల్సి ఉంది. కల్వకుర్తి నియోజకవర్గంలో ఇంకా అనేక మౌలిక సమస్యలు ఏర్పాటు చేయాల్సి ఉంది.ముఖ్యంగా కల్వకుర్తి పూతల పథకం ద్వారా ఆమనగల్ కర్తాల్ వెల్దండ మాడుగుల కల్వకుర్తి గ్రామాలకు సాగు నీరు అందించాల్సి ఉంది. ఇప్పటికే కల్వకుర్తి పొద్దల పథకం ద్వారా అనేక గ్రామాలకు సాగునీరు వచ్చేలా ప్రయత్నం చేశాను. వెల్దండ మండల పరిధిలో ఏకలవ్య పాఠశాలను తీసుకొచ్చాను. గురుకుల పాఠశాల సైతం ఇక్కడికి వచ్చేలా ప్రయత్నం చేశాను. రైతులకు కష్టాలు తీర్చడానికి అనేక మందికి వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్లు ఇప్పించాను.

నవతెలంగాణ : కల్వకుర్తి నియోజకవర్గంకు మీరు ఎటువంటి కార్యక్రమాలు చేస్తారు ?

ఎమ్మెల్సీ : కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలో ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సి ఉంది. మండలాల నుంచి నియోజకవర్గానికి కలిపే లింకు రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాను. ప్రధాన రహదారికి కలిపే గ్రామీణ రోడ్లను సీసీ రోడ్లుగా మార్చాను. ఇంకా కల్వకుర్తికి ఇంజనీరింగ్ వైద్య పీజీ కళాశాలలు రావాల్సి ఉంది.

నవతెలంగాణ : విద్యార్థుల నైపుణ్యం కోసం మీరు ఎటువంటి కృషి చేస్తున్నారు ?

ఎమ్మెల్సీ : విద్యార్థులు పాఠ్యాంశాలను చదవడమే కాదు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలి. ముఖ్యంగా పోటీ పరీక్షల నిర్వహణ సమయంలో సాంకేతిక పరిజ్ఞానంతో చదవకపోతే ఉపాధి కోసం తాపత్రయపడే ఉద్యోగాలు రావు. అందుకే నైపుణ్యాన్ని పెంపొందింప చేసే ప్రయత్నం చేసుకోవాలి. స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలు సైతం నిర్వహిస్తాం.

నవతెలంగాణ : ఇంకా మీరు ఎటువంటి కార్యక్రమాలు చేశారు ?

ఎమ్మెల్సీ : నేను ఎమ్మెల్సీ అయిన తర్వాత నియోజకవర్గానికి కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేశాను.ముఖ్యంగా సాగునీరు తాగునీరుతో పాటు గ్రామ పంచాయతీల ఏర్పాటుకు నేను విశ్వ ప్రయత్నం చేశాను. కడ్తాలా, చారగొండ,ఊరుకొండ మండలాలను చేయడానికి నేను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ప్రయత్నించాను. కేసీఆర్ ,కేటీఆర్ తో ఒప్పించి కల్వకుర్తికి ఆర్డీఓ కార్యాలయాన్ని తీసుకొచ్చాను.

నవతెలంగాణ : మీరు ప్రజలకు ఇచ్చే సలహాలు సూచనలు ఏమిటి ?

ఎమ్మెల్సీ : ఈ ప్రాంతంలో నిజాయితీతో ఎలాంటి స్వార్థం లేకుండా పనిచేస్తున్న నాయకులను ప్రజలు గమనించాలి.కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ను సద్వినియోగం చేసుకోవాలి. ఈ ప్రాంత అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న వారిని గమనించాలి. నిజాయితీతో నిష్పక్షపాతంగా పనిచేస్తున్న వారికే అవకాశం కల్పించాలి. నేను విద్యాసంస్థల నడుపుతూ తెలంగాణ రాష్ట్ర కోసం ప్రత్యక్షంగా పరీక్షంగా కృషి చేశాను. ఇదివరకు నన్ను ఎలా ఆదరించారో అభిమానించారో మునుముందు ఈ నియోజకవర్గ ప్రజలు నాకు అండదండలుగా నిలవాలని కోరుకుంటున్నాను.



మొక్కలు పెంచుకునేలా చూడాలి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు పెంచుకునేలా చూడాలని డిఆర్‌డిఎపిడి నరసింగరావు అన్నారు. తిమ్మాజీపేట మండల కేంద్రంలోని నర్సరీ పల్లె ప్రకృతి వనాలను సందర్శించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా కొనసాగుతున్న సమాంతర భూమి వాలుకట్టల పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు అదేవిధంగా వెంకయ్యపల్లి సమీపంలోని ప్రాజెక్టు పనులను పరిశీలించి అప్పాజీపల్లిలో రైతు తన ఇంటి పెరటిలో పెంచుకున్న మొక్కలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిసరాల పరిశుభ్రత ను పరిశీలించి పలు విషయాలపై మాట్లాడారు పలు సూచనలు చేశారు అనంతరం నరసన్న గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచులు వేణుగోపాల్ గౌడ్ జల్లి తిరుపతమ్మ ఎంపీడీవో కరుణశ్రీ ఏపీవో నర్సింలు పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

ఆన్లైన్లో వృద్ధుల సమస్యల స్వీకరణ

వనపర్తి : ఇకపై ఆన్లైన్ లో వృద్ధుల సమస్యలను స్వీకరిస్తామని జిల్లా సంక్షేమ అధికారి రామ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి, మహిళ శిశు, వికలాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖ వనపర్తి కార్యాలయంలో వృద్ధుల సమస్యలు ఆన్‌లైన్‌లో స్వీకరించుటకు గానూ వెబ్ సైట్ :సీనియర్ సిటిజన్ మెయింటెనెన్స్ (%Senior citizen maintenance cases monitoring system)https://t sseniorcitizens. cgg.gov.in% నందు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ వెబ్ సైట్ ను శనివారం స్థానిక జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయములో జిల్లా సంక్షేమ అధికారి ప్రారంభించారు. అవసరమున్న సీనియర్ సిటిజన్స్ సద్వినియోగము చేసుకోవాలని రామ మహేశ్వర్ రెడ్డి సూచించారు.

పోటీ పరీక్షల కోచింగ్ కు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ వనపర్తి

టీఎస్ ఎస్సి స్టడీ సర్కిల్, మహబూబ్ నగర్ లో 5 నెలల ఫౌండేషన్ కోర్సు నిర్వహించేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి నుశిత శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఫౌండేషన్ కోర్సులో గ్రూప్-2, 3, 4 తో పాటు బ్యాంకింగ్, ఆర్ఆర్‌బి, యస్‌యస్‌సి. పోటీ పరీక్షల కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలప్రకారం, టీఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్, మహబూబ్ నగర్లో రెసిడెన్షియల్ పద్ధతిలో 5 నెలల ఫౌండేషన్ కోర్సు గ్రూప్-2, 3, 4 తో పాటుగా బ్యాంకింగ్, ఆర్ఆర్‌బి, ఎస్ఎస్‌సి పోటీల పరీక్షల కోసం కోచింగ్ ప్రకటన విడుదలైందని పేర్కొన్నారు. కావున ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని విద్యార్హత పూర్తి అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ, పిడబ్ల్యుడి అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తును www.tsstudycircle.co.in% లో ఈనెల 14వ తేదీ లోపు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 21వ తేదీ ఉదయము 11.00 నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. ఈ కోర్సుకు ఎంపికైన వారికి హాస్టల్ వసతి, ఉచిత భోజన వసతి, 2500/- విలువైన స్టడీ మెటీరియల్, నాణ్యమైన తరగతుల భోదన, పర్సనల్ అలవెన్స్ ఇతర సౌకర్యాలు కల్పిస్తారని పేర్కొన్నారు. అభ్యర్థులు ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలన్నారు. తల్లి తండ్రుల ఆదాయము 3.00 లక్షలకు మించరాదన్నారు. అభ్యర్థులు ఎలాంటి ఉద్యోగము లేక ఎటువంటి ఇతర కోర్సులు చదువుతూ ఉండరాదన్నారు. అభ్యర్థి ఇంతకు ముందు జిల్లా స్టడీ సర్కిల్‌లో కానీ, హైదరాబాద్ ప్రధాన బ్రాంచ్ స్టడీ సర్కిల్‌లో కానీ కోచింగ్ తీసుకొని ఉండరాదని తెలిపారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ %www. tstudycircle.co.in% లో నోటిఫికేషన్ చూసు కోవాలని, ఇతర సమాచారం కోసం 9885929862, 8977340006, 8309657774 నెంబరును సంప్రదించాలని పేర్కొన్నారు.

కొత్తకోట మున్సిపాలిటీకి నిధులు ఇవ్వండి

నవ తెలంగాణ - కొత్తకోట

కొత్తకోట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం శాసనమండలి సభ్యులు ఏవిఎన్‌రెడ్డిని నాయకులు ఎద్దుల రాజ వర్ధన్ రెడ్డితో మున్సిపల్ కౌన్సిలర్లు కలిసి వినతిపత్రం అందజేశారు. కొత్తకోట మున్సిపాలిటీలో ఆయా వార్డులో అనేక సమస్యలు ఉన్నాయని ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని అందుకు మీకు కేటాయించిన నిధులను కొత్తకోట మున్సిపాలిటీ అభివృద్ధికి మంజూరు చేయాలని కోరారు. సాధ్యమైనంత మట్టుకు నా నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని కౌన్సిలర్లుకు శాసన మండలి సభ్యులు భరోసా నిచ్చారు.ముందుగా శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భరత్ భూషణ్, మన్యం, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

ఆరెకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా శ్రీనివాసులు



నవతెలంగాణ- మిడ్జిల్

అఖిలభారత ఆరెకటిక సంఘం తెలంగాణ రాష్ట్రం సాహిత్య సాంస్కృతిక విభాగం అధ్యక్షుడుగా డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులును , తెలంగాణ ప్రాంత అఖిల భారత ఆరెకటిక సంఘం అధ్వర్యంలో శుక్రవారము హైదరాబాద్ నగరంలోని ఖైరతబాద్ ఆరెకటిక సంఘ భవనంలో నిర్వహించారు. కార్యక్రమంలో బహుముఖ ప్రజ్ఞాశాలి కవి, రచయిత, అధ్యాపకుడు,సామాజికవేత్త, కుల శ్రేయోభిలాషి, ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శనివారం తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండలం బోయిన్ పల్లి గ్రామనికి చెందిన డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులును అఖిల భారత ఆరెకటిక సంఘం తెలంగాణ రాష్ట్రం, సాహిత్య సాంస్కృతిక విభాగం చైర్మన్ గా నియామక ప్రమాణపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఆరెకటిక కులబంధువులు విద్య , ఉద్యోగ, ఉపాధి మొదలగు రంగాలలో ప్రతిభ కనబరచాలని కోరారు. సాహిత్య , సాంస్కృతిక విభాగాలతో పాటు, కుల అభివృద్ధికి నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అఖిల భారత అరెకటిక సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అత్తికారి మల్లేశ్ , రాష్ట్ర యువజన అధ్యక్షులు గోగికార్ నవీన్ , జాతీయ ప్రధాన కార్యదర్శి హింగోలేకార్ సంతోష్, జాతీయ కోర్ కమిటి సభ్యులు ప్రశాంత్ మురారికార్ , రాష్ట్ర కార్యదర్శి కంటెకార్ దుర్గ ప్రసాద్, కోర్ కమిటీ సభ్యులు కోయల్ కార్ మల్లికార్జున్ శ్రీనివాస్, గోగికార్ సాయి బాబా, ఖైరతాబాద్ అధ్యక్షులు భగవాన్, ప్రధాన కార్యదర్శి ఘన్ శ్యామ్, తింగరికారి వైద్యనాథ్, గౌకికార్ జితేందర్ , పాల్గొన్నారు అనంతరం శ్రీనివాసులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

వారం వారం సదరం క్యాంపు నిర్వహణ

నవతెలంగాణ వనపర్తి

వనపర్తి జిల్లాలో సదరం సర్టిఫికెట్లు పొందని అర్హులైన దివ్యాంగులందరికీ మే నెలలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వారం వారం సదరం క్యాంపులు నిర్వహించనున్నట్లు డిఎంహెచ్ వో రవిశంకర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సదరం సర్టిఫికేట్ పొందని (కొత్త/రెనివల్) వారు మీ దగ్గరలోని మీ సేవ కేంద్రాలలో స్లాట్ బుకింగు చేసుకొని మీకు సూచించిన తేదీలలో వనపర్తి జిల్లా జనరల్ ఆసుపత్రిలో సంబంధిత డాక్టర్లుతో వికలత్వ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని అర్హులైన వారు సదరం సర్టిఫికెట్లను పొందాలని సూచించారు. ఈ సదరం వికలత్వ నిర్ధారణ పరీక్షలకు వచ్చే వారు ఆధార్ కార్డు జీరాక్స్, మీ సేవ రసీదు, పాత సదరం సర్టిఫికెట్స్ పాస్ పోర్ట్ సైజు ఫోటో మాస్కులు తప్పకుండా ధరించి సదరం క్యాంపునకు రావాలని తెలియజేశారు. ఈనెల 8వ తేదీ సోమవారం సాయంత్రం నాలుగు గంటల తర్వాత స్లాట్ బుకింగ్స్ అవుతాయని జిల్లా వైద్యశాఖ అధికారి పేర్కొన్నారు.

ఘనంగా ఎస్ఆర్‌రెడ్డి పుట్టినరోజు

నవతెలంగాణ- ధన్వాడ

ధన్వాడ బస్టాండ్ దగ్గర టిఆర్ఎస్ కార్యకర్తలు ఎస్ఆర్‌రెడ్డి పుట్టినరోజును మండల టిఆర్ఎస్ అధ్యక్షులు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నిర్వహించారు. నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి కి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



నెరవేరనున్న దశాబ్దాల కల

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన సీఎంఓ ముఖ్య కార్యదర్శి స్మితా సబర్వాల్



నవతెలంగాణ- వనపర్తి

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా దక్షిణ తెలంగాణ ప్రజల దశాబ్దపు కల నెరవేరుతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఆదేశాలతో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శులు స్మిత సబర్వాల్, ఎంపీ రాములుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2015 జూన్ 11న 35 వేల కోట్లతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేశామని తెలిపారు. కొన్ని సాంకేతిక కారణాలవల్ల పనులు ఆలస్యమైనాయని మంత్రి తెలిపారు. ఇటీవల నూతన సచివాలయం ప్రారంభోత్సవం అనంతరం సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు త్వరి తగతిన పూర్తి చేయా లని సంబంధిత ఇంజనీర్లను ముఖ్య మంత్రి ఆదేశించారు. దీంతో పాల మూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని నార్లాపూర్ రిజర్వాయర్ పంపు పనులను పరిశీలిం చామని తెలిపారు. కృష్ణానది లోని ఏడు టీఎంసీల నీటితో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి పాలమూరు రంగారెడ్డి నల్గొండ జిల్లాలను కలిపి 12 లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రణాళిక తయారు చేసినట్లు మంత్రి తెలిపారు. భవిష్యత్తులో నీటి ఇబ్బందులు రాకుండా ఉన్న నీటి కేటాయింపులతో ఈ ప్రాంత ప్రజల అవసరాలు తీర్చేందుకు ఈ పథకం చేపట్టినట్లు మంత్రి తెలిపారు. పనులు పురోగతిలో ఉన్నాయని సంబంధిత ఇంజనీర్ల ద్వారా నార్లాపూర్ రిజర్వాయర్ నుండి దశలవారీగా ఎలక్ట్రికల్ మెకానికల్ పనులు ఇంజనీరింగ్ బృందాలతో ఏజెన్సీల ద్వారా పరిశీలించినట్లు తెలిపారు. ఇక్కడి ప్రాంత ప్రజల దశాబ్దపు కల త్వరలో నెరవేరబోతుందని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభమైతే దక్షిణ తెలంగాణ సస్యశ్యామలం కానున్నదని మంత్రి తెలిపారు. అనంతరం హైదరాబాదు నుండి వచ్చిన ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితా సబర్వాల్ ఏదులలో నీటిపారుదల శాఖ అధికారులతో సాగునీటి ప్రాజెక్టు పై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎంపీ రాములు, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్, ఇరిగేషన్ ఈఎన్సి మురళీధర్ రావు, సలహాదారు పెంటా రెడ్డి, నాగర్ కర్నూల్ ఇరిగేషన్ సి ఈ హమీద్ ఖాన్, మేఘ కంపెనీ ప్రతినిధి ఉమామహేశ్వర్ రెడ్డి, జిల్లా అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

త్వరితగతిన ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్
- మే నెలాఖరు వరకు రెండు పడక గదుల అలాట్మెంట్ పూర్తి
- జిఓ 58, 59, 76, 118 క్రింద పట్టాల పంపిణీ త్వరితగతిన పూర్తి చేయాలి



నవతెలంగాణ- వనపర్తి

త్వరితగతిన ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్నందలాల్ పవర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు, ఆరోగ్య మహిళ, సి.ఎం.ఆర్., ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఇళ్ల స్థలాల వివరాలు అప్లోడింగ్, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల నిర్మాణం, 58, 59, 76, 118 ప్రభుత్వ జి.ఓ. ల ప్రకారం చేయవలసిన క్రమబద్దీకరణ, ఆయిల్ పామ్ సాగు, ఎరువుల పర్యవేక్షణ వ్యవస్థపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. లిఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జిల్లా ఐడిఓసి వీడియో సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు.లి లిసి.ఎస్. శాంతి కుమారి మాట్లాడుతూలి కంటి వెలుగు, ఆరోగ్య మహిళా శిబిరాలను జిల్లా కలెక్టర్ లు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ నాణ్యమైన సేవలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించి రైతుల వద్ద నుంచి చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మేర మౌలిక వసతులు కల్పించాలని, గన్నీ బ్యాగుల కోరత లేకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ఉన్న సిఎంఆర్ రైస్ డెలివరి పై జిల్లాల వారీగా సీఎస్ రివ్యూ నిర్వహించారు. అధికంగా పెండింగ్ ఉన్న జిల్లాలు 10 రోజులలో, మిగిలిన జిల్లాలు 3 రోజులో సీఎంఆర్ రైస్ డెలివరి చేయాలని సీఎస్ తెలిపారు. జీఓ 58 క్రింద పట్టాల పంపిణీ కార్యక్రమం 3 రోజులో పూర్తి కావాలని, జీఓ 59 కింద 10 వేల 750 మంది దరఖాస్తుదారులు 3 లక్షల లోపు రుసుము చెల్లించాల్సి ఉందని, వచ్చే వారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఫస్ట్ ఇనస్టాల్మెంట్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జీఓ 76 కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులు వచ్చే వారం నాటికి పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. గత సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు లక్ష ఎకరాల వరకు విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేయడం జరిగిందని, ప్రస్తుత సంవత్సరం 2 లక్షలకు పైగా ఎకరాల లక్ష్యంతో కార్యాచరణ తయారు చేసామని, ప్రతి నెలా లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని సీఎస్ సూచించారు. లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లి కంటి వెలుగు శిబిరాల నిర్వహణ పకడ్బందీగా జరగాలని, ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాల పంపిణీ ఎప్పటికప్పుడు జరిగే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్య మహిళా కేంద్రాల ద్వారా మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. దీనిలో రిఫరల్ కేసుల పై అధిక శ్రద్ధ వహించాలని, ఆశా కార్యకర్తలు, అంగన్ వాడీల ద్వారా ఆరోగ్య కేంద్రాల నిర్వహణ పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ట్యాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు సకాలంలో చెల్లింపు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెండింగ్ స్టాక్ 10 రోజులలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలి తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పై సమీక్ష నిర్వహించారు. అలాగే గ్రూప్ వన్ గ్రూప్ ఫోర్ పై సమీక్ష జరిగింది. జీఓ 59,59 చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయిల్ పామ్ పై మోటివేషన్ చేయాలి. ఈ వీడియో సమావేశంలో డిఎంహెచ్ వో రవిశంకర్, ఏవో సాయి నాథ్ రెడ్డి, ఆర్డీవో పద్మావతి డిఎం కొండలరావు, మార్కెటింగ్ అధికారి స్వరాన్ సింగ్, హార్టికల్చర్ అధికారి సురేష్, తహసీల్దార్ రాజేందర్ గౌడ్ ఏవో సుధాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బైరాపూర్ ప్రీమియర్ లీగ్ విజేతలకు బహుమతులందజేత



నవ తెలంగాణ వెల్దండ

గత మూడు రోజులుగా వెల్దండ మండల పరిధిలోని బైరాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ద్వార్ల కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన బైరాపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల విజేతలకు కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ శనివారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాలలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఒక్కరు క్రమశిక్షణతో ఆటలలో పాల్గొన్నప్పుడే వారు అంతిమ విజయాన్ని సాధించగలుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండ సర్పంచ్ భూపతి రెడ్డి ,ఉప సర్పంచ్ రమేష్ , మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్ , డైరెక్టర్ రుక్కయ్య , రైతు అధ్యక్షులు భాస్కర్ రావు, డైరెక్టర్ బాన్నే శ్రీనివాస్ ,మాజీ వైస్ ఎంపిపి వెంకటయ్య గౌడ్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహుని రథోత్సవం..

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని బైరాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీనంసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం తెల్లవారుజామున రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలలో భాగంగా శనివారం కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొని లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు శాలువాకప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దార్ల కుమార్ , ఉప సర్పంచ్ రమేష్ గౌడ్ , గ్రామస్తులు , అయోధ్య రాంరెడ్డి , రవీందర్ రెడ్డి , రాజు యాదవ్, మల్లేష్, రమేష్ ఆలయ పూజారి నరహరి తదితరులు పాల్గొన్నారు.

తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్న రైస్ మిల్లర్లు

- కాంగ్రెస్ నాయకుల ఆరోపణ



నవ తెలంగాణ- కొత్తకోట

తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని పిసిసి ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు పల్లెపాగు ప్రశాంత్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బోయెజ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం కొత్తకోట మండల పరిధిలోని వడ్డవాట, చర్లపల్లి గ్రామాల్లో రైతులు ఆరబెట్టుకున్న ధాన్యం రాశులను తడిసి మొలకెత్తిన ధాన్యాలను కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జి.మధుసూదన్ రెడ్డి సూచన మేరకు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు గొప్పలు చెప్పుకొంటున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో గ్రామాల్లో రైతులు రేయింబవళ్ళు కష్టపడి ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల తడిసిపోయి మొలకెత్తిన ధాన్యాలను చివరకు రైస్ మిల్లర్లు తరుగుల పేరుతో క్వింటాళ్లకు ఐదు,ఏడు కిలోల చొప్పున కోత పెట్టి మిల్లర్లు మోసం చేసి నిండా ముంచేస్తూ దోచుకుంటున్న ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు రైతుల గోడు పట్టదా అని ప్రశ్నించారు.చర్లపల్లి గ్రామం లో రైతులు ధాన్యం కళ్లాలో పోసుకొని నెల రోజులు నుంచి గన్నీ బ్యాగులు, హమాలి,లారీల కొరత, కొనుగోలు లో సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు వరకు కూడా కాంటా చేయనుందు వల్ల రైతులు కిసాన్ కాంగ్రెస్ బృందం ముందు మహిళ రైతులు మనోవేదనతో వారు గోడు వెళ్లబోసుకున్నారని తెలిపారు. రైతుల దయనీయ పరిస్థితిని పరిశీలించేందుకు ప్రభుత్వం అధికారులు కాని ప్రజాప్రతినిధులు కాని ముఖ్యమంత్రి ఎనిమిదేళ్ళ గా ఎప్పుడు పంటపొలాలను ధాన్యం రాశులకు పోయి రైతులను పరామర్శించ లేదుని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి లు పాపయ్య గారి కృష్ణా రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, కౌన్సిలర్ చీర్ల నాగన్న సాగర్, సర్పంచ్ యస్, శేఖర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి పి.మోహన్ రెడ్డి,గంగు బాల్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రామ్ లాల్ నాయిక్, బానుప్రకాష్ రెడ్డి,నారాయణ, రైతులు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ ఎప్పుడు..?

తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటుచేసిన గ్రామ పంచాయతీలు, మేజర్ పంచాయతీలు తేడా లేకుండా అన్ని గ్రామ పంచాయతీలకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించారు. గ్రామపంచాయతీలు కార్యదర్శులకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందజేయడంలేదు.




నవతెలంగాణ - వీపనగండ్ల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ గ్రామాలభివృద్ధికి కృషి చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గతంలో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం చే నియమించినప్పటికీ 3సంవత్సరాల ప్రొహిబీషన్ చేశారు. 2019 ఏప్రిల్ 12వ తేదీన నియమించి రాష్ట్రవ్యాప్తంగా 90335 మందిని జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమిoచింది .మూడు సంవత్సరాలు పని చేస్తే రెగ్యులర్ చేయాలి. కానీ అలా చేయకుండా ప్రభుత్వం రెండు సంవత్సరాలు ఉంటే దానికి ఒక సంవత్సరం పొడిగిస్తూ 26 జీవోను పెంచి మూడు సంవత్సరాలు పెంచిందన్నారు. ఏప్రిల్ 11, 2023 కు ప్రొ హిబిమిషన్ పనిచేయడం జరిగిందన్నారు. సర్వీస్ రూల్స్ ను రెగ్యులర్ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటుచేసిన గ్రామ పంచాయతీలు, మేజర్ పంచాయతీలు తేడా లేకుండా అన్ని గ్రామ పంచాయతీలకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించి గ్రామపంచాయతీలు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు చేసేందుకు కార్యదర్శులు కృషి చేశారు. 11, ఏప్రిల్ 2023 తేదీ వరకు నాలుగు సంవత్సరాలు ప్రో హిబిషన్ కాలం పూర్తయింది ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటనలు రాలేదన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు మూడు రకాల బాధ్యతలు చేపడుతూ 36 రకాల రికార్డులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు

వీపనగండ్ల మండలంలో 14 గ్రామ పంచాయతీల గాను, ఇద్దరు రెగ్యులర్, 12 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్నారు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నాలుగు సంవత్సరాలు పనిచేసిన నెలకు 28,719 వేతనం చెల్లిస్తుంది ఇతర వేతన అలవెన్స్ లు ఇంటికి రాయి, పిఎఫ్, సౌకర్యాలు, ఉద్యోగ భద్రత లేకుండానే నాలుగు సంవత్సరాలు పూర్తి చేసామని పంచాయతీ కార్యదర్శులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమను క్రమబద్ధీకరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కోరుచున్నారు

ఒత్తిడీతో పనిచేస్తున్నాం.



గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఇతర శాఖ అధికారులకు సంపూర్ణంగా సంపూర్ణంగా సహకరిస్తూ పనిచేస్తున్నం ఇక ఒత్తిడీలు ఉన్న పనిచేస్తున్నాం.

బాల శేషు,
జూనియర్ పంచాయతీ కార్యదర్శి, రంగవరం


రెగ్యులర్ చేయాలి. నరేష్ గౌడ్



ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పనిచేస్తూ గ్రామీణ ఉపాధి పథకం, హరితహారం, సంక్షేమ పథకాల్లో అమలులో ప్రజలకు వారధిగా పనిచేస్తున్నాం.

జూనియర్ పంచాయతీ
కార్యదర్శి వీపనగండ్ల

ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నాం.



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సక్రమంగా, ప్రజలకు అంద విధంగా సమర్ధవంతంగా నిర్వహిస్తున్నాం. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నాం.

శ్రీకాంత్.
జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షులు

అనుదినం జనపక్షం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నాగర్‌కర్నూల్, కల్వకుర్తి

నాగర్‌కర్నూల్ జిల్లా

ఆదివారం 7 మే 2023

ప్రత్యామ్నాయ సంస్కృతిని ప్రోత్సహిద్దాం : సీఐటీయూ

నవ తెలంగాణ -కందనూలు

కార్మికులు నిరంతరం పనిలోనే కాకుండా మానసిక అభివృద్ధి కోసం క్రీడలు ముఖ్యమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం సిఐటియు ఆధ్వర్యంలో మేడే వారోత్సవాలు భాగంగా జడ్పీ గ్రౌండ్లో కార్మికుల మధ్య ఆటల పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం వివిధ పండుగలకు ఆటల పోటీలు నిర్వహిస్తుంటారని కానీ కార్మికులకు కర్షకులకు అత్యంత ముఖ్యమైన పండగ మేడే అని అటువంటి మేడే సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రత్యామ్నాయ సంస్కృతిలో భాగంగానే కార్మికులకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పోదిల రామయ్య ,కోశాధికారి అశోక్ కార్మికులు రాజు, రవి వెంకటేష్, తిరుపతయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలులో బిల్లుల చెల్లింపులు సత్వరమే జరగాలి

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సి.ఎస్ సమీక్ష

నవతెలంగాణ- కందనూలు

సేకరిస్తున్న వరి ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించిన బిల్లులను సత్వరమే చెల్లించేందుకు చొరవ చూపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమం, కంటి వెలుగు శిబిరాలను విరివిగా సందర్శిస్తూ, క్షేత్రస్థాయిలో ఇవి మరింత సమర్థవంతంగా అమలు జరిగేలా చూడాలన్నారు. శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో వివిధ అంశాలపై సి.ఎస్ సమీక్ష నిర్వహించారు. డబుల్ బెడ్ రూమ్ పథకంతో పాటు కంటి వెలుగు, ఆరోగ్య మహిళా, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ఎరువుల నిల్వలను సమకూర్చుకోవడం, జీ.ఓ నెం.లు 58 , 59 , 76, 118 అమలు, ఆయిల్ పామ్ లక్ష్య సాధన తదితర అంశాల ప్రగతిని సమీక్షిస్తూ సూచనలు చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని రైతుల నుండి సేకరించి, పారా బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతుందన్నారు. ధాన్యం సేకరించిన వాటికి డబ్బులు చెల్లించడం లో జాప్యం లేదన్నారు.

ఐక్యత ఫౌండేషన్ జాబ్ మేళా విజయవంతం



నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో శనివారం నిర్వహించిన జాబ్ మేళా విజయ వంతమైంది. దాదాపు 57 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై నిరుద్యోగ యువతీ యువకులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. నియోజవర్గంలోని దాదాపు 1200 మంది నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య పరిష్కరించడానికి నా వంతు కృషి చేస్తున్నానని చెప్పారు. యువతకు అవసరమైన అవకాశాలు కల్పిస్తే వారు అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు. ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే నియోజవర్గంలో అనేకమంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని చెప్పారు. జాబ్ మేళాలో నిరుద్యోగ యువత ఇంత పెద్ద సంఖ్యలో పాల్గొనడం చూస్తుంటే నిరుద్యోగ సమస్య ఏ స్థాయిలో ఉందో చెప్పగానే తెలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నాయకులు వరప్రసాద్ రెడ్డి, సభ్యులు యూసుఫ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

చెరుకూర్ గ్రామాభివృద్ధికి కృషి

నవతెలంగాణ వెల్దండ

చెరుకూరు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని వెల్దండ వైస్ ఎంపిపి శాంతి గోపాల్ నాయక్ , గ్రామ సర్పంచ్ రేవతి రాజశేఖర్ అన్నారు. శనివారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి నిధులు రూ.4 లక్షల తో గ్రామంలోనీ సిసి రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్య మంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు లాలయ్య , భీమరాజు , యాదయ్య , మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఇన్ పెర్టిలిటీ క్యాంపును ఉపయోగించుకోండి

నవతెలంగాణ- తెలకపల్లి

మండల కేంద్రంలోని విమల్ కేర్ వెల్ హాస్పిటల్ లో ఈనెల 8న సోమవారం హైదరాబాదు శ్రీ సాయిరాం ఇన్ పెర్టిలిటీ నిర్వాహకులు డాక్టర్ ప్రసన్న గోలి ఎండి డిజిఓ, డాక్టర్ జ్యోతి ఎం డి జి ఓ ల ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత ఆరోగ్య ఇన్ పెరటిలిటీ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ వైవి చలం శుక్రవారం సాయంత్రం తెలిపారు. ఈ ఉచిత క్యాంపులో సంతానం లేని వారికి ఉచిత పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ ఉచిత క్యాంపు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు

విద్యుత్ ఘాతానికి కాడెద్దు మృత్యువాత

నవతెలంగాణ - ఊరుకొండ



ప్రమాద భరితంగా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగల మూ లంగా 80వేల విలువచేసే కాడెద్దు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన సంఘటన ఊరుకొండ మండల పరిధిలోని ముచ్చర్లపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. బాధిత రైతు నార్ల యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ముచ్చర్లపల్లి గ్రామ సమీపంలో గల తిరుపతయ్య, తాజుద్దీన్ రైతుల వ్యవసాయ పొలంలో గల ట్రాన్స్ఫార్మర్ వద్ద మేత మేస్తున్న కాడెద్దు ప్రమాదవశత్తు విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. కళ్ళముందే 80వేల విలువ చేసే కాడెద్దు మృతి చెందడంతో బాధిత రైతు యాదయ్య రోధించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. ఈ మేరకు బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చని బిజెపి

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చని బిజెపి ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దించాలని సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ఫయాజ్ అన్నారు. బీజేపీ కో హటావో దేశ్ కో వచ్చావు అనే నినాదంతో సిపిఐ పార్టీ చేపట్టిన ఇంటింటికి సిపిఐ శనివారం నాటికి దేవినేని పల్లికి చేరుకుంది . శనివారం సిపిఐ పార్టీ జెండాను ఎగురవేసి ముందుకు సాగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చం దంలో విఫలమయ్యాయిఆయన దుయ్యబడ్డారు. 2014 నాటికి 400 ప్రభుత్వ రంగ సంస్థలు నిర్మించుకొని స్వరం మన దిశగా అడుగులు వేశామని మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ కాలంలో ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణాల ప్రైవేటీకరణాల సంస్థలకు తలుపులు పూర్తిగా తెరవబడ్డాయని దేశంలో లాభసాధిగా నడిచే బ్యాంకులు ఇన్సూరెన్స్ కంపెనీలు ఉక్కు బొగ్గు రైల్వే విమానం ఆయిల్ కంపెనీలు ఆఖరుకు రక్షణ రంగంతో సహా అన్ని రంగాలను ప్రవేశికరణ చేసేలా బిజెపి ప్రభుత్వం చట్టాలు చేయబడ్డాయని ఆయన అన్నారు. ప్రారంభించబడిన పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఫయాజ్ గారు డిమాండ్ చేశారు. సిపిఐ ప్రజాపోరుయాత్ర ఈనెల 12వ తేదీన కొల్లాపూర్ పట్టణానికి చేరుకుంటుంది తెలిపారు. ప్రజా పోరు యాత్ర బహిరంగ సభను స్థానిక గ్రామపంచాయతీ ముందు సెంటర్ నందు నిర్వహించనున్నట్లు ఈ సభకు ప్రతి పల్లె నుండి వాడనుండి ప్రజలు అధిక సంఖ్యలో కదలి రావాలని పిలుపు ఇచ్చారు, రెండోసారి మోడీ అధికారం చేపట్టిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలను అమాంతం పెంచి సామాన్యుడు మూడు పూటలా తిండి తినే పరిస్థితి లేకుండా చేశారని విమర్శించారు. అర్హులైన పేదలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు దక్కేవరకు సిపిఐ విశ్రమించబోదని స్పష్టం చేశారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటి స్థలాలు కేటాయించాలని, ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, దళితబంధు పథకంలో దళారీ వ్యవస్థను నిర్మూలించాలని, గ్రామాలలో వార్డులలో సమస్యలను తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు టీ నరసింహ, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు తుపాకుల వెంకటేష్, మండల సిపిఐ పార్టీ కార్యదర్శి బుల్లెద్దుల శ్రీనివాసులు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

కేఎల్ఐ కాల్వల సైజు తగ్గిస్తున్నారు



నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఉన్న ప్రధాన కాలువల మరమ్మత్తు పేరుతో సంబంధిత శాఖ అధికారులు కాలువల సైజు తగ్గిస్తున్నారు. కే ఎల్ ఐ 29వ ప్యాకేజీ 126వ కిలోమీటర్ వద్ద కల్వకుర్తి మండల పరిధిలోని జీడిపల్లి గ్రామ సమీపంలో గత కొంతకాలంగా ప్రధాన కాల్వల మరమ్మత్తు పనులు కొనసాగుతున్నాయి. జీడిపల్లి వద్ద ఉన్న ప్రధాన కాలువ సైజు పూర్తిగా తగ్గించే ప్రయత్నం జరుగుతుంది. ఇప్పటికే ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు సక్రమంగా అందక రైతుల పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో కాలువల సైజు తగ్గించడం వల్ల భవిష్యత్తులో మరింత నష్టం జరిగే అవకాశం ఉంది.

-కాల్వల సైజు తగ్గుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు.

కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన ప్రధాన కాలువల సైజు తగ్గుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని కే ఎల్ ఐ జేఏసీ చైర్మన్ బండెల రామచంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఈ ప్రాంతానికి చెందిన ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం వల్ల రైతులకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- మంత్రులు, ముఖ్యమంత్రి కార్యదర్శి స్మిత సభర్వాల్



నవతెలంగాణ కందనూలు/ కొల్లాపూర్

కరువు పీడిత ప్రాంతాలైన ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి తో పాటు నల్గొండ లోని కొంత ప్రాంతానికి తాగునీరు అందించేందుకు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశించారు. కొత్త సచివాలయం పూర్తి అయ్యాక రాష్ట్ర ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన మొదటి మంత్రివర్గ సమావేశంలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల పై ప్రతిపాదనలు పంపాల్సిందిగా సూచిస్తూ మంత్రులు, ముఖ్యమంత్రి కార్యదర్శి స్మిత సభర్వాల్ తో ప్రతినిధి బృందాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక పంపాల్సిందిగా ఆదేశించినందున శనివారం ప్రతినిధి బృందం వివిధ స్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ రెండు రాష్ట్రాలకు రావాల్సిన నీటి వాటాలు తేల్చడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైం దన్నారు. బ్రజేశ్ కుమార్ కమిటీ ఏర్పడి 20 ఏళ్ళు అవుతున్న, తెలంగాణా రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు పూర్తి అయిన ఇప్పటికి నీటి వాటా తేల్చలేకపోయిందన్నారు. 2015లో శంఖుస్థాపన చేసిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులకు కొంతమంది కావాలని ఆటంకాలు కలిగించడం, కేంద్ర ప్రభుత్వ సహకారం లేనందున ఇప్పటికే ఆలస్యమైందన్నారు. అందుకే 21 నియోజకవర్గాల ప్రజలకు తాగునీటి సరఫరాకు అదేవిధంగా రాష్ట్ర తాగునీటి అవసరాలకు, భవిష్యత్తులో తెలంగాణాకు రావాల్సిన నీటి వాటకు లోబడి తాగునీటి అవసరాలు తీర్చేందుకు రాబోయే రెండున్నర నెలల్లో పనులు పూర్తి చేసి మోటార్ల ద్వారా నీరు ఎత్తిపోసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ రోజు ప్రతి నిధుల బృందం సర్జిపూల్ హెడ్ రెగ్యులేటరీ పనులు, పంపు హౌజ్, కంట్రోల్ రూమ్, మెయిన్ కెనాల్, మిషన్ భగీరథ కెనాల్ పనులను పరిశీలించారు. పనులు సంతృప్తికరంగా కొనసాగుతున్నాయని, వచ్చే రెండున్నర నెలల్లో పనులు పూర్తి చేసి నీళ్లు తొడటం ప్రారంభిస్తా మన్నారు. చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి కార్యదర్శి స్మిత సభర్వాల్ పనులను పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేసేందుకు వేగం పెంచాలని కాంట్రాక్టర్లు, ఇంజనీర్లను ఆదేశించారు. రోజువారీగా పనులు పూర్తి చేసేవిధంగా ప్రణాళికలు చేసుకొని షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సర్జిపూల్ హెడరెగ్యులేటర్, ఎలక్ట్రో మెకానికల్ పనులు, కంట్రోల్ రూమ్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యుల సహకారం తీసుకోవాలని సూచించారు. నార్లపూర్ నుండి కుడికిళ్ల వరకు మెయిన్ కెనాల్ పనులను పరిశీలించిన ప్రతినిధుల బృందం మిగిలిన 3.5 కిలోమీటర్ల పనులు నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం వట్టేమ్ రిజర్వాయర్ ను పరిశీలించారు. ఇక్కడ దాదాపు 90 శాతం పనులు పూర్తి అయ్యాయని మిగిలిన 10 శాతం పనులను గరిష్టంగా మూడు నెలల్లో పూర్తి చేయాలని అధికారులను సూచించారు. ప్యాకేజ్ నెంబర్ 12 దగ్గర మిషన్ భగీరథ కెనాల్ ను పరిశీలించారు. కెనాల్ కు హైడ్రాలిక్ గేట్ ల ఏర్పాటుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ ఇంజనీర్లను ఆదేశించారు. ప్రతినిధి బృందంలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో పాటు ఎంపీ రాములు, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, సీఎంవో కార్యదర్శి స్మిత సబర్వాల్, జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్, ఇరిగేషన్ ఈ.ఎన్.సి. మురళీధర్ రావు, సలహాదారు పెంటారెడ్డి, ఇరిగేషన్ సీ.ఈ హమీద్ ఖాన్, ఎస్.ఈ. విజయ్ భాస్కర్ రెడ్డి, ఈ.ఈ. పార్థ సారథి, మేఘా కంపెనీ ప్రతినిధి ఉమామహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జూనియర్ పంచాయతీ కార్మికుల దీక్షలు



నవతెలంగాణ -కల్వకుర్తి

తమ సమస్యలు పరిష్కరించాలని జూనియర్ పంచాయతీ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు యధావిధిగా కొనసాగుతున్నాయి. వారి దీక్షలు శనివారం నాటికి 9వ రోజుకు చేరుకున్నాయి. కల్వకుర్తి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో చేపట్టిన దీక్షలలో జూనియర్ పంచాయతీ కార్మికులు మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్మికుల సర్వీసు క్రమబద్ధీకరణ విషయంలో ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తుందని అన్నారు. నాలుగు సంవత్సరాల సర్వీస్ పూర్తయిన క్రమబద్ధీకరించకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మల్లేష్ యాదవ్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : గ్రామీణ ప్రాంతంలో పని చేస్తున్న జేపిఎస్,ఓపిఎస్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ తెలకపల్లి మండలానికి చెందిన పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అర్థం రవి, బాలగౌడ్, టీచర్ పర్వతాలు, రాముడు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్ మాట్లాడుతూ జేపీఎస్ ఓ పి ఎస్ సంబంధం లేకుండా "వన్ నోటిఫికేషన్ వన్ రెగ్యులరైజేషన్ " లో భాగంగా పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజేషన్ చేసి జీవో విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్ మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రొబేషన్ కాలం ముగిసినందున జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజస్ చేయాలని వారు ఎంపీడీవో కార్యాలయం ముందు 9వ రోజు చేస్తున్నటువంటి సమ్మెకు వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని బిసి పొలిటికల్ జేసీ నాగర్కర్నూల్ జిల్లా కన్వీనర్ డి. అరవింద్ చారి శనివారం సంపూర్ణ మద్దతు తెలిపారు.. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు నరేందర్ రెడ్డి. వీరాచారి. భాస్కర్. రమేష్. రాజు. సుజాత. విజయ.లక్ష్మి మరియు ఓపీఎస్ వారు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి : తెలంగాణ రైతు సంఘం

నవ తెలంగాణ- కోడేరు

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కోడేరు మండల కేంద్రంలోని సింగయిపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాస్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరుగుదల పేరిటప్రభుత్వం మోసం చేస్తుందని అలాగే తేమశాతం 18 శాతం ఉన్నా కూడా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొలతలలో ఎలాంటి తగ్గ దల లేకుండా చూడాలని ఆయన అన్నారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని, ప్రతి రైతుకు గన్ని బ్యాగులు అందించి అకాల వర్షాల నేపథ్యంలో త్వరగా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. లారీల కొరత లేకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం కోడేరు మండల కార్యదర్శి రమేష్, ఈశ్వర్, మల్లయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



యువ సంఘర్షణ సభను విజయవంతం చేయాలి

- మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి

నవతెలంగాణ- కందనూలు

ఈనెల 8న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని సరూర్ నగర్ లో నిర్వహించే యువ సంఘర్షణ సభకు ఏఐసీసీ నేత ప్రియాంక గాంధీ ముఖ్య అతిథిగా హాజరై నిరుద్యోగులు మరియు యువత ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై పూర్తిస్థాయిలో వివిధ విధానాలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించనుందని ఈ బహిరంగ సభకు జిల్లా నుండి నిరుద్యోగ యువతీ యువకులు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నేత నాగం జనార్దన్ రెడ్డి కోరారు శనివారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఫల్యాల వల్లే యువతకు ఉపాధి అవకాశాలు దక్కడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ప్రతి సంవత్సరం ఉద్యోగ క్యాలెండర్ ను విడుదల చేసి ఆ విధంగా నియామకాలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. నిండు శాసనసభలో ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా 1,67,000 ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయని ప్రకటించి సంవత్సరాలు గడుస్తున్నా ఎందుకు నియామకాలు చేపట్టడం లేదని అన్నారు. ఉద్యోగుల ఆత్మహత్యలకు ముఖ్యమంత్రి మరియు ప్రభుత్వం కారణమని అన్నారు.



ప్రభుత్వం నియమిస్తున్న సిట్ ల వల్ల ఏలాంటి ప్రయోజనం లేదని ప్రభుత్వం గతంలో నాయిమ్ కేసులో మియాపూర్ భూముల కేసులో డ్రగ్స్ కేసులో విచారణలు చేపట్టిన వాటి నివేదికలు ఎందుకు ప్రభుత్వం బహిర్గతం చేయలేదని ప్రశ్నించారు వీటివల్ల ఎలాంటి ప్రయోజనం లేదని పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ప్రశ్నాపత్రాల లీకేజీ లో బాధ్యత వహించి మంత్రి కేటీఆర్ ముఖ్యమంత్రి కేసీఆర్ లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పనిలో జరిగిన అవినీతిలో ముఖ్యమంత్రి కేసీఆర్ హస్తం లేకపోతే ఎందుకు విచారణ జరిపించడం లేదని ప్రశ్నించారు నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని అన్నారు ఈ సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి మునిసిపాలిటీ అధ్యక్షులు తిమ్మాజీపేట పాండు తాడూరు మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మయ్య తెలకపల్లి మండల కార్య నిర్వాహక అధ్యక్షులు బాలా గౌడ్ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ చంటి అహ్మద్ పాషా సత్యం పాల్గొన్నారు

వీవోఏల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ- తెలకపల్లి



వివోఏల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి కనీస వేతనం నెలకు26వేలరూపాయలు చెల్లించాలని నాగర్ కర్నూల్ కాంగ్రెస్ జిల్లా పార్టీ జిల్లా నాయకులు అర్థం రవి అన్నారు. శనివారం వివో ఏలు చేపట్టిన సమ్మె దీక్షల లకు వారు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 18 సంవంత్సరాల నుండి మహిళా సంఘాలకు వివో ఏ లు ఆర్థికంగా, సామాజికంగా సేవలు అందిస్తున్నామని అయినా కనీస వేతనం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వివో ఏ ల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నారాయణ గౌడ్ ,ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం బాలగౌడు, టీచర్ పర్వతాలు, వివోఏ ల మండల అధ్యక్షురాలు నాగలక్ష్మి, కార్యదర్శి సుధ, కోశాధికారి మల్లేష్, ఖాజాజీ, నీలమ్మ, పరహాతు బేగం, గిరిజ, ఫరహత్ బేగం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణవాగుతండాను బొల్లం పల్లిలో కలపాలి

నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని కళ్యాణవాగు తండాను బొల్లంపల్లి గ్రామపంచాయతీలో కలపాలని , జ్యోతియా నాయక్ తండ ను మహాత్మా గాంధీ తండ లో కలపాలని శనివారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కు వినతి పత్రం గ్రామస్తులు అందజేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హామీ ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ను కలిసిన వారిలో వెల్దండ మండల మాజి ఎంపీపీ జయప్రకాష్ , పోతేపల్లి ఎంపిటిసి చిట్టి కార్తు రాం ,మాజీ ఎంపిటిసి హనుమంతు నాయక్ , అల్లం తోట బావి తండా ఉపసర్పంచ్ శీను , గ్రామస్థులు సింహ నాయక్ ,హనుమంతు నాయక్ ,దన్ సింగ్ నాయక్, రాంచందర్ తదితరులు ఉన్నారు.

దళిత ఉపకులాలన్నీ ఏకతాటిపైకి రావాలి

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

దళిత ఉపకులాలన్నీ ఏకతాటి పైకి రావాలని తెలంగాణ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మూరి రాములు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఈనెల 21వ తేదీన కొల్లాపూర్ నియోజక వర్గంలో జరిగే మాల, మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళన కరపత్రాలను తెలంగాణ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మూరి రాములు, తెలంగాణ దండోరా వ్యవస్థాపకులు మీసాల రాముడు ఆదేశాల మేరకు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ లో ఉండే 59 కులాల ప్రజలందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. దళితఒక తాటిపైకి రావాలనే ఉద్దేశంతో, అందరిని సంఘటితం చేయాలని ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అందుకోసం మాల, మాదిగ, ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని, మొట్టమొదటిసారిగా కొల్లాపూర్ పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు హాజరై జయప్రదం చేయాలని దళిత సంఘాల నాయకులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా నాయకులు. కడ్తల విజయ్ మాదిగ , తెలంగాణ జానపద కళాకారుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు కటేపాగా నరసింహ, గడ్డంయాదగిరి,జ్యోతి,పర్వతాలు,సల్లేశ్వరం.నాగరాజు,సుభాష్, భాస్కర్ ,నరహరి.ఉపకులాల, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి బీమాతో కుటుంబాలకు ధీమా

నవతెలంగాణ- తెలకపల్లి

ప్రధానమంత్రి సురక్ష బీమా తో కుటుంబాలకు ఆర్థిక భీమా ఏర్పడుతుందని నాగర్ కర్నూలు జిల్లా ఏపీజీవీబీ బ్యాంకు ఆర్ఎం భీమ్ సేన్ రావు అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్న ముద్దునూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ కార్వంగ బ్యాంకు శాఖ ద్వారా గ్రామంలోని రైతులకు,యువకులకు గ్రామ ప్రజలందరికి 18 నుండి70 సంవత్సరాల వారికి ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యో పథకాల గురించి ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలకు ఇన్సూరెన్స్ పట్ల అవగాహన కల్పించారు. ప్రమాదవశాత్తు మరణించిన వి మాధవి రెడ్డి సతిమణి వి. ఊర్మిలకి ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ ద్వారా 10 లక్షల రూపాయల చెక్కును వారు అందజేశారు. బ్యాంక్ మేనేజర్ పరమేశ్వర్ మాట్లాడుతు సంవత్సరానికి కేవలం 1456 రూపాయలు చెల్లిస్తే 24,00000 ఇన్సూరెన్స్ వర్తిస్తుంద ని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ తులసమ్మ పి వి వి శాస్త్రి,నోడల్ ఆఫీసర్ రమేష్ , బిడియం నరేష్ ,తెల్కపల్లి మండల ఎంఎంఎస్ ఏపిఎం నిరంజన్ ,గ్రామ సర్పంచ్ దామోదర్ రెడ్డి బ్యాంకుమిత్ర,తదితరులు వివిధ నాయకులు పాల్గొన్నారు

మహిళా దారుణ హత్య ..

నవతెలంగాణ- కందనూలు.

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నీ నెల్లికొండ చౌరస్తాలో శనివారం దారుణం చోటుచేసుకుంది మహిళ అక్రమ సంబంధం పెట్టుకున్న వ్యక్తి ఆమెను కత్తితో అతి దారుణంగా పొడిచి హత్య చేసిన సంఘటన సంచలనంగా మారింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తాడూరు మండలం చర్ల ఇటికాల గ్రామానికి చెందిన ఎల్లమ్మ వివాహం అనంతరం భర్తకు దూరంగా ఉంది. ఆ క్రమంలో ఎల్లమ్మకు తుమ్మలసూరు గ్రామానికి చెందిన బాలకృష్ణతో గత ఏడాదిగా పరిచయం ఏర్పడింది. అది అక్రమ సంబంధానికి దారితీసింది. ఇటీవల ఇద్దరి మధ్య జరిగిన గొడవ కారణంగా బాలకృష్ణ ఎల్లమ్మపై పగ పెంచుకున్నాడు. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లోని నెలికొండ చౌరస్తాలో ఎల్లమ్మ తన తల్లితో నడుచుకుంటూ వెళు ండగా బాలకృష్ణ వెనకనుంచి వెళ్లి కత్తితో ఆమెను 3 బలమైన పోట్లు పొడిచాడు. దాంతో రక్తపు మడుగులో ఎల్లమ్మ కుప్ప కూలింది. వెంటనే స్థానికుల సమాచారం మేరకు 108 సహాయంతో జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఎల్లమ్మ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితు ని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేశారు.

వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానదం

నవ తెలంగాణ- అచ్చంపేట రూరల్

అచ్చంపేట పట్టణ భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి ముక్తాల వెంకటేష్ జన్మదినము సందర్భంగా ఎస్సీవి గుప్తా వృద్ధాశ్రమంలోనీ ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు మరియు అన్నదానము చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పులి జాల రమేష్, కోశాధికారి శంకర్ లింగం, శేఖర్ కళాంజలి, శంకర్, ఎండి రెహాన్, జిల్లా అధ్యక్షులు నరేష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న వివోఏల నిరవధిక సమ్మె

నవ తెలంగాణ పెద్దకొత్తపల్లి

ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేశాలను రాష్ట్రవ్యాప్తంగా వివో ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి 20వ రోజుకు చేరుతుంది. వివోఏలు తమ సమస్యల పరిష్కారం కోసం నిరావధిక సమ్మె గత 20 రోజులుగా ఎండకు వానకు తరుస్తూ చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని నాగర్ కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటి సాయి ప్రకాష్ అన్నారు. కార్య క్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటిసాయి ప్రకాష్,గోపాల్, కురుమయ్య, రాజు,రమేష్, జగన్,వెంకటస్వామి,ప్రవీణ్, శివలీల,సావిత్రి,పార్వతమ్మ, నజియా, పెరుమండ్ల పల్లీపార్వ తమ్మ, సుధాకర్, సురేఖ,సువర్ణ తది తరులు పాల్గొన్నారు.







నూతన జడ్జికి న్యాయవాదుల స్వాగతం

నవతెలంగాణ- ధరూర్

గద్వాల కోర్టులో అడిషనల్ జ్యూడిషీయల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ శ్రీ ఉదయ్ నాయక్ గద్వాల కోర్టులో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా నూతన జడ్జికి స్వాగతం, పరిచయ కార్యక్రమం అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి న్యాయవాదులు తిమ్మయ్య పూజారి శ్రీధర్ కటేశ్వర్లు మర్యాద పూర్వకంగా కలిసినవారిలో ఉన్నారు

జర్నలిస్టులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలాలు వేగవంతం చేయాలి

ధరూర్ : జోగులాంబ గద్వాల్ జిల్లా,మండల కేంద్రాలలో పనిచేసే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు త్వరగా కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అపూర్వ చౌహాన్ కు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన అడిషనల్ కలెక్టర్ వెంటనే కలెక్టర్ దృష్టికి పై అధికారుల దృష్టికి తీసుకొని త్వరలో మీ ప్లాట్లు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు బి.గిరిబాబు. కార్యదర్శి వెంకటేశ్వర్లు. సీనియర్ జర్నలిస్ట్ ముకుందరావు. ఆంధ్రజ్యోతి వెంకటేష్. రామన్ గౌడ్. అంజి కమిటీ సభ్యులు. చారి మెట్రో ఈవినింగ్. విరాఘవ గౌడ్, సుధాకర్, వెంకట్రావు జనం సాక్షి, కేబీ తిమ్మప్ప, జోగులంబ టీవీ డైరెక్టర్, అనిల్ కుమార్ వార్త.,ప్రభాకర్ సీనియర్ జర్నలిస్ట్, రాఘవేంద్ర, గోపాల్ ,ప్రజాజ్యోతి. తదితరులు పాల్గొన్నారు.

.కేటిఆర్ ను కలిసిన జెడ్పి చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య

నవతెలంగాణ -ధరూర్

పాలమూరు జిల్లా మంత్రి శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలో జరిగిన ఐటి టవర్,శిల్పారామం, నైట్ సఫారీ,సహ వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం చేశారు. బహిరంగ సభలో ఐ.టి పరిశ్రమల మరియు మున్సిపల్ శాఖామంత్రి కల్వకుంట్ల తారక రామారావు గారితో కలిసి పాల్గొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పి చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య పాల్గొని పుష్పగుచ్చాం ఇచ్చి స్వాగతం పలికి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర రెడ్డి, ఎమ్మెల్సీలు గోరేంటి వెంకన్న, కసిరెడ్డి నారాయణ రెడ్డి,స్పోర్ట్స్ కార్పొరేషన్ చైర్మన్ ఆంజనేయులు గౌడ్, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చందు,ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ బండారి భాస్కర్,వివిధ జిల్లా చైర్మన్ లు ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పాము కాటుకు ఎద్దు మృతి

ఊట్కూర్ : పాముకాటుకు ఎద్దు మృతి చెందిన సంఘటన మల్లేపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం ఈ విధంగా ఉన్నాయి మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన కర్రె తమ నోళ్ళ అంజప్ప వ్యవసాయ పనులు చేసుకోవడానికి పొలంలో ఎద్దులకు తీసుకుని వెళ్ళగా పొలంలో ఎద్దు కు పాము కాటు వేయడంతో అక్కడికి ఎక్కడే మృతి చెందింది. సంబంధిత అధికారులకు విషయం తెలుపగా మంచి పరిశీలించి పంచినామా చేశారని గ్రామస్తులు పేర్కొన్నారు. మృతి చెందిన ఎద్దు విలువ దాదాపు 70 వేల వరకు ఉంటుందని గ్రామస్తులు పేర్కొన్నారు.

తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయండి

కృష్ణ : తెలంగాణ భరోసా బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఎస్పి మండల అధ్యక్షులు మల్లికార్జున్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని గుడెబల్లూరు గ్రామంలో పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివారం హైదరాబాద్ లోని సరూర్ నగర్ స్టేడియంలో జరిగే తెలంగాణ భరోసా సభకు ముఖ్య అతిథిగా బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి జాతీయ కోఆర్డినేట్ రాంజీ గౌతమ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విచ్చేయుచున్న సందర్భంగా కృష్ణ మండల ప్రజలు విద్యావంతులు, మహిళలు, నిరుద్యోగులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని మండల బహుజన సమాజ్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బండారు చంద్రశేఖర్ నియోజకవర్గ ఇన్చార్జి పాలెం వెంకటయ్య మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర కృష్ణయ్య బహుజన కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవరాసులను కాపాడుదాం

ధరూర్ : ఈ వేసవిలో జీవరాసులను కాపాడుదామని జోగులాంబ గద్వాల్ జిల్లా లోని లైఫ్ చేంజ్ ఫౌండేషన్ లైఫ్ చేంజ్ ఫౌండేషన్ ఫౌండర్ పరుశరాముడు అన్నారు. టీం సభ్యులు డోర్ టూ డోర్ అవేర్నెస్ నిర్వహించారు.జోగులాంబ గద్వాల్ జిల్లాలోని చిన్నారులు ఈ వేసవిలో ఇంటి దగ్గర ఎక్కువగా మొబైల్ అట్రాక్షన్ కి గురి అవుతుంటారు. పిల్లలతో కుటుంబ సభ్యులు ఎక్కువ సమయం కేటాయించండి. వారికి పర్యావరణం పరిరక్షణం గురించి తెలియజేయండి.ఈ కార్యక్రమంలో లైఫ్ చేంజ్ ఫౌండేషన్ ఫౌండర్ పరుశరాముడు , జిల్లా కో ఆర్డినేటర్ లక్ష్మినారాయణ మరియు టీం మెంబర్ ప్రభాకర్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వనత్ జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

గట్టు : మండలం పరిధిలోని తొపెట్లమోరుసు. గ్రామంలో హై కోర్టు లాయర్ దిలీప్ కుమార్ కుమారుడు విశ్వనత్ కుమారు.జన్మదిన వేడుకను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. హాజరైన గట్టు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మలపల్లి రవి నాయుడు అనంతరం కేక్ కటింగ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ యూత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మే డే ముగింపు వారోత్సవాలను జయప్రదం చేయండి

నారాయణపేట టౌన్ : నేడు మే డే వారోత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కో కన్వీనర్ జి. వెంకట్రామ రెడ్డి జిల్లా కేంద్రంలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో జరిగే మే డే వారోత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు జి వెంకట్రామిరెడ్డి, బలరాం ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ పిలుపునిచ్చారు. ఈ సభకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్రాములు, సిఐటియు రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ లు ముఖ్య వక్తలుగా హాజరవుతున్నట్లు శనివారం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడి, ఆశ, మధ్యన భోజనం, కార్మికులు, క్షేత్ర సహాయకులు, వివోఏలు, ఆర్పీలు, ఒప్పందం ఏఎన్ఎంలు, మున్సిపల్, గ్రామపంచాయతీ, భవన నిర్మాణ కార్మికు,లు ఆటో అమాలి, వీధి వ్యాపారులు, తదితర రంగాల ఉద్యోగ కార్మికులందరూ వ్యవసాయ కూలీలు, రైతులు అత్యధిక సంఖ్యలో హాజరై వివంతం చేయాలని కోరారు.

మే 10 నుండి రిలే నిరాహార దీక్షలు

నారాయణపేట టౌన్ : కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని మే 10వ తేదీ నుండి రిలే నిరాహార దీక్షలు ప్రారంభిస్తున్నట్లు కోటకొండ మండల సాధన సమితి నాయకులు పిలుపునిచ్చారు. శనివారం దానిపేట మండల పరిధిలోని తిరుమలపూర్లోని వీధిలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కోటకొండ మండల సాధన సమితి నాయకులు కే. శ్రీనివాస్, జి. వెంకట్ రాములు, ఎఢ్ల రాజు, బాలకృష్ణ , బొర్ర రాములు మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉన్నా కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. . కోటకొండ గ్రామంలో మే 10వ తేదీన మండల కేంద్రంలో ప్రకటించాలని ఎర్రిలే నిరాహార దీక్షలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలి

గట్టు : ఉపాధి హామీ పథకం కింద ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలి కలెక్టర్ అన్నారు. మండలం ఎల్లం దొడ్డి గ్రామపంచాయతీ నందు ఉపాధి హామీపథకం కింద చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో 260 మంది వరకు కూలీలు బాల కుంటలో ఉపాధి హామీ పథకానికి పనికి వెళ్లారు, కుంట పనికి సంబంధించిన ఎస్టిమేట్ ను మరియు అదే విధంగా వర్క్ ఫైల్ ను పరిశీలించారు. ఎస్టిమేట్ లోని క్వాంటిటీల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. కూలీలకు ప్రతిరోజు 270 రూపాయలు వచ్చే విధంగా కూలీలకు మేట్ల కు మార్కౌట్ ఇవ్వవలసినదిగా టెక్నికల్ అసిస్టెంట్ కు ఆదేశించారు.గ్రామంలో ఉన్నటువంటి అందరు కూలీలకు సరిపడే పని దినాలను కల్పించాలన్నారు. ఈ సందర్భంగా వంద రోజులు ఉపాది హామీ పనులు పూర్తి అయి న సందర్భంగా పని చేసిన ఇద్దరు కూలీలను జిల్లా కలెక్టర్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ఉమాదేవి, అడిషనల్ డి ఆర్ డి ఓ నాగేంద్ర, ఎంపీడీవో చెన్నయ్య, ఎంపీ ఓ, ఏపీవో ప్రసాద్, , టి ఏ దొరబాబు ,సర్పంచ్ రాధిక, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

ధాన్యం కొనుగోలులో బిల్లుల చెల్లింపులు సత్వరమే జరగాలి

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సి.ఎస్ సమీక్ష

నవతెలంగాణ -ధన్వాడ

రైతుల నుండి సేకరిస్తున్న ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన బిల్లులను సత్వరమే చెల్లించేందుకు చొరవ చూపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమం, కంటి వెలుగు శిబిరాలను విరివిగా సందర్శిస్తూ, క్షేత్రస్థాయిలో ఇవి మరింత సమర్థవంతంగా అమలు జరిగేలా చూడాలన్నారు. శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో వివిధ అంశాలపై సి.ఎస్ సమీక్ష నిర్వహించారు. డబుల్ బెడ్ రూమ్ పథకంతో పాటు కంటి వెలుగు, ఆరోగ్య మహిళా, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ఎరువుల నిల్వలను సమకూర్చుకోవడం, జీ.ఓ నెం.లు 58 , 59 , 76, 118 అమలు, ఆయిల్ పామ్ లక్ష్య సాధన తదితర అంశాల ప్రగతిని సమీక్షిస్తూ సూచనలు చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని రైతుల నుండి సేకరించి, పారా బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగుల కొరత తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో బిల్లులు జమ చేసే విషయంలో జాప్యానికి తావులేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ విషయమై కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పందిస్తూ అలాగే జిల్లా లో 102 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తునామాన్ని ఇప్పటి వరకు 93 కేంద్రాలను ప్రారంభించామన్నారు. మిగితవాటిని కూడా అతి త్వర లో ప్రారంభిస్తామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు ధాన్యాన్ని కొనుగోలు చేశామని, కొన్న వాటికీ రైతుల ఖాతాల్లో డబ్బులు వేశామని సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. ధాన్యం తరలించే వాహనాల రిజిస్ట్రేషన్ చేసుకోవడం



జరుగుతుందన్నారు. వచ్చే వారం నాటికి పెండింగ్ బిల్లుల చెల్లింపులన్నీ పూర్తి చేస్తామని తెలిపారు. ఆరోగ్య మహిళా, కంటి వెలుగు కార్యక్రమాలకు మంచి స్పందన లభిస్తోందని, వీటి ద్వారా ప్రజలకు మరింత నాణ్యమైన సేవలందేలా చొరవ చూపాలని సీ.ఎస్ సూచించారు. ఇప్పటికే కంటి వెలుగు కార్యక్రమం 69 రోజులు పూర్తి చేసుకుందని, ఇదే తరహాలో మిగిలిన 31 రోజుల పాటు శిబిరాలను పకడ్బందీగా నిర్వహిస్తూ లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ప్రిస్క్రిప్షన్ అద్దాల పంపిణీ త్వరగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మహిళలు వినియోగించుకునేలా చూడాలని, ఈ కార్యక్రమం అమలవుతున్న ఆసుపత్రులను క్రమం తప్పకుండా సందర్శిస్తూ అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ధరూర్ : త్వరితగతిన ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు, ఆరోగ్య మహిళ, సి.ఎం.ఆర్., ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఇళ్ల స్థలాల వివరాలు అప్లోడింగ్, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల నిర్మాణం, 58, 59, 76, 118 ప్రభుత్వ జి.ఓ. ల ప్రకారం చేయవలసిన క్రమబద్ధీకరణ, ఆయిల్ పామ్ సాగు, ఎరువుల పర్యవేక్షణ వ్యవస్థపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. సి.ఎస్. శాంతి కుమారి మాట్లాడుతూ కంటి వెలుగు, ఆరోగ్య మహిళా శిబిరాలను జిల్లా కలెక్టర్ లు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ నాణ్యమైన సేవలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించి రైతుల వద్ద నుంచి చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మేర మౌలిక వసతులు కల్పించాలని, గన్నీ బ్యాగుల కోరత లేకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. వీడియో సమావేశం లో పాల్గొన్న కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ జిల్లాలో మిగిలిన కొనుగోలు కేంద్రాలు ఓపెన్ చేయాలనీ, కొనుగోలు చే సిన ధాన్యం వివరాలు ట్యాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, జిల్లా లో అయిల్ ఫార్మ్ తోటలా పెంపక్కానికి భూములను గుర్తించాలని అధికారులకు ఆదేశించారు. ఈ వీడియో స మావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహన్ .ఆర్.డి. ఓ. రాములు డి.యం . హెచ్.ఓ. డాక్టర్ సిద్దప్ప, డి.సి.ఓ. ప్రసాద్ రావు,వ్యవసాయ అధికారి గోవిందనాయక్ ఉద్యానవన అధికారి అక్బర్, రాజు,సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై ఈ బాటలు వేస్తున్న ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి



నవతెలంగాణ -ఉండవల్లి

జోగులమ్మ గద్వాల జిల్లాలో ప్రజల సమస్యలు పై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారం కోసం బాటలో వేస్తున్నట్లు అందులో భాగంగా శనివారం ప్రయాణికుల సౌకర్యార్థం మేరకు విశ్వగురు బ్రహ్మణి పేరుతో చల్ల వెంకట్రాంరెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థి బస్సు షెల్టరును ప్రారంభించారు. గద్వాల అలంపూర్ నియోజకవర్గం అన్ని మండలాల్లోనూ భారత రాష్ట్ర సమితి కార్యకర్తల అభిమానులు ఆయనకు పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలంపూర్ నియోజకవర్గం నుంచి రాజకీయాల్లో ఎమ్మెల్సీ అభ్యర్థిగా స్థానికంగా ఇంతవరకు ఎవరికి అవకాశం రాలేదని. చల్ల వెంకట్రామరెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపీ కావడం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు నియోజవర్గ ప్రజలు తెలిపారు. అభివృద్ధికి నిధులు కేటాయించి ఇక్కడ సమస్యలు పరిష్కరించే విధంగా ఎమ్మెల్సీ అభ్యర్థి చల్ల వెంకట్రామిరెడ్డి బాటలు వేస్తారని ఆశిస్తున్నారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అనేక అభివృద్ధి పనులు చేశారని. ఆయన పట్టుదలతో శాసనసభ్యులుగా మొదట సారిగా అబ్రహం ని రెండవసారిగా సంపత్ కుమార్ ను శాసనసభ్యులు గెలిపించారు. మూడవసారి ఈ అవకాశం మరీ ఎవరికి వరిస్తుందో చూడాల్సిందే.

ఉపాధి హామీ పథకం కింద ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలి : కలెక్టర్



నవతెలంగాణ ధరూర్

ఉపాధి హామీ పథకం కింద ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శనివారం గట్టు మండలం ఎల్లం దొడ్డి గ్రామపంచాయతీ నందు ఉపాధి హామీపథకం కింద చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో 260 మంది వరకు కూలీలు బాల కుంటలో ఉపాధి హామీ పథకానికి రావడం జరిగిందన్నారు. కుంట పనికి సంబంధించిన ఎస్టిమేట్ ను మరియు అదే విధంగా వర్క్ ఫైల్ ను పరిశీలించారు. ఎస్టిమేట్ లోని క్వాంటిటీల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. కూలీలకు ప్రతిరోజు 270 రూపాయలు వచ్చే విధంగా కూలీలకు మేట్ల కు మార్కౌట్ ఇవ్వవలసినదిగా టెక్నికల్ అసిస్టెంట్ కు ఆదేశించారు. గ్రామంలో ఉన్నటువంటి అందరు కూలీలకు సరిపడే పని దినాలను కల్పించాలని, వీరికి సంబంధించి కుంటపనితోపాటు హార్టికల్చర్ ,హరితహారం, భూ సంరక్షణ పనులను మొదలగు వాటిలో పనిని కల్పించాలని ఆఆదేశించారు. గత సవత్సరం ఎన్ని జాబ్ కార్డులు ఇచ్చారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వంద రోజులు ఉపాది హామీ పనులు పూర్తి అయి న సందర్భంగా పని చేసిన ఇద్దరు కూలీలను జిల్లా కలెక్టర్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ఉమాదేవి, అడిషనల్ డి ఆర్ డి ఓ నాగేంద్ర, ఎంపీడీవో చెన్నయ్య ఎంపీ ఓ, ఏపీవో ప్రసాద్, , టి ఏ దొరబాబు ,సర్పంచ్ రాధిక, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు



సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం

నవ తెలంగాణ గట్టు

గట్టు మండల కేంద్రంలోని సంక్షేమ గురుకుల పాఠశాలలోని సమ్మర్ క్యాంపు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి హాజరయ్యారు అనంతరం ఆమె మాట్లాడుతూ సమ్మర్ క్యాంపు చాలా సక్సెస్ఫుల్గా కంప్లీట్ చేసుకున్నందుకు విద్యార్థినిలకు మరియు స్టాఫ్ మెంబర్స్ అందరికీ అభినందనలు తెలిపారు 15 రోజులలో చాలా బాగా నేర్చుకున్నారు విద్యార్థినీలను ప్రశంసించారు . ఈ సమ్మర్ క్యాంప్ లో ఫోక్ ఆర్ట్ క్లాసికల్ డాన్స్ ,మ్యూజిక్, సైన్స్ ప్రాజెక్ట్ వంటి అనేక విషయాల్లో పిల్లలు చాలా చక్కగా నేర్చుకున్నారు అని ఆమె అన్నారు కార్యక్రమంలోని కేటి దొడ్డి గట్టు అల్లంపూర్ మానపాడు బాల్నగర్ దాదాపు 200 మంది విద్యార్థులు కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిహెచ్ వాణి మేడం ,డి సి ఓ రఘు ,ఎంఈఓ కొండారెడ్డి తాసిల్దార్ అహ్మద్ ,సర్పంచ్ ధనలక్ష్మి విద్యార్థిని ల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీసీలు తమ హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలి...

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తట్టే మహేష్...

నవతెలంగాణ - అయిజ



బీసీలు తమ హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తట్టే మహేష్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా నడిగడ్డ ముద్దుబిడ్డ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తట్టే మహేష్ ఒక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీసీలు చాలా ఏండ్లుగా అన్యాయానికి గురవుతున్నారు. తెలంగాణలో బీసీలు 56 శాతమని సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ చెపుతోంది. కానీ అధికారం దక్కలేదు. బీసీలను రాజకీయంగా దెబ్బతీయాలన్న ఆధిపత్య పాలకుల ఎత్తుగడను విజ్ఞులైన బీసీ మేధావులు ఎందుకు ప్రశ్నించడం లేదు? ఇంకా ఎన్నాళ్లు మౌనంగా ఉంటారు? తెలంగాణ ఏర్పడి తొమ్మిది ఏండ్లు గడిచింది. కానీ సొంత రాష్ట్ర పాలనలో కూడా బలహీన వర్గాలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం ఆశించిన స్థాయిలో అందలేదన్నది వాస్తవం. దీనికి ప్రధాన కారణం అధిక సంఖ్యాకులైన బీసీలకు నాయకత్వంలో రాజ్యాధికారం లేకపోవడమే. అందువల్ల రాజ్యాధికారం సాధనే ముఖ్యం అనే అవగాహనతో, ప్రజలను చైతన్యం చేయడానికి, ఆ దిశలో జరిగే చైతన్య కార్యక్రమాల్లో జనాల్ని భాగస్వాములను చేసే లక్ష్యంతో జోగులాంబ గద్వాల జిల్లాలో బీసీ గర్జన ఏర్పాటుకై రాష్ట్రంలో మొట్టమొదటిగా బీసీ గర్జన అనే నినాదంతో పెద్దలు ఆర్ కృష్ణయ్య జాతీయ అధ్యక్షులు మరియు రాజ్యసభ సభ్యులు రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోళ్ల సత్యనారాయణ వారి సమక్షంలో గద్వాల జిల్లాలో జరిగే సభకు విద్యార్థులు ముఖ్యపాత్ర వహించాలి ఎందుకంటే ఆనాడు తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ముందుండి పోరాడి ప్రాణ త్యాగం చేసి తెచ్చుకున్నాం మన తెలంగాణ రాష్ట్రాన్ని బీసీ హక్కులకై కాపాడుకుందాం అని అతి త్వరలో గద్వాలలో బీసీ గర్జనకు పిలుపునిస్తూ రావాలని కోరడం జరిగింది. వారు కూడా స్పందిస్తూ తప్పకుండా వస్తామని హామీ ఇవ్వడం జరిగినది..

విద్యార్థులు ఓ లక్ష్యాన్ని పెట్టుకొని చదవాలి

నవతెలంగాణ గట్టు

జీవితంలో ఏదైనా సాధించాలనే లక్ష్యాన్ని పెట్టుకుని విద్యలో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి విద్యార్థినీలకు పిలుపునిచ్చారు. శనివారం గట్టు మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలను సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులు వేసవి సెలవులు వృధా చేసుకోకుండా ఉండేందుకు విద్యార్థులకు క్రీడలు, కళలు, ఇతర రంగాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నదని తెలిపారు. ఈ శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యలో, అన్ని రంగాలలో ముందుకు సాగాలన్నారు. ప్రస్తుతం 15రోజులలో విద్యార్థులు ఎంతో నేర్చుకున్నారని ఇంకా నేర్చుకోవాల్సి ఉన్నదని అన్నారు. అనంతరం కలెక్టర్ విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.ఈ సమావేశంలో సర్పంచు ధనలక్ష్మి, తహసీల్దార్ జుబేర్, ప్రిన్సిపాళ్లు, సిహెచ్. వాణి, సురేఖ, లక్ష్మీనారాయణ, కోఆర్డినేటర్ రఘు, విద్యార్థినిలు పాల్గొన్నారు

తెలంగాణ భరోసా సభలో ఎస్సీ రిజర్వేషన్లపై మాయావతి స్పష్టత ఇవ్వాలి

- మాదిగఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్

నవతెలంగాణ - ధరూర్

తెలంగాణ భరోసా సభలో ఎస్సీ రిజర్వేషన్లపై మాయావతి స్పష్టత ఇవ్వాలని - మాదిగఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం హైదరాబాద్ లో 7వ తేదీన జరుగనున్న తెలంగాణ భరోసా సభకు రానున్న మాయావతి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పట్ల తమ స్పష్టమైన వైఖరి తెలియజేయాలని జోగులాంబ గద్వాల ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ డిమాండ్ చేశారు.శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్ ల విధానంతో ఎస్సీలోని మెజార్టీ జనాభా ఉన్న కులాలకు అన్యాయం జరుగుతుందని అన్నారు.సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ డిమాండ్ పట్ల ఎస్సీల పార్టీ,బహుజనుల పార్టీ అని చెప్పుకునే బిఎస్పీ పార్టీ వర్గీకరణపై తమ స్పష్టమైన వైఖరిని చెప్పకపోవడం విడ్డూరమన్నారు. తెలంగాణ



భరోసా సభలోనే ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా మాయావతి తమ నిర్ణయాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇవ్వని ఏ పార్టీ అయినా కూడా మాదిగలు విశ్వసించరని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఆంజనేయులు మాదిగ,ఖన్నా మాదిగ,డి.మన్యం మాదిగ,మోషన్న మాదిగ,బల్గెర ఏసన్న మాదిగ,ధరూర్ అబ్రహాం మాదిగ,రంజిత్ మాదిగ,రంగన్న పాల్గొన్నారు

సీసీ రోడ్డు పనులను ఎంపీపీ పరిశీలన



నవతెలంగాణ గట్టు

మండలం పరిధిలోని అంతంపల్లి గ్రామం మెయిన్ రోడ్ సీసీ రోడ్ నిర్మాణ పనులను ఎంపీపీ జె.విజయ్ కుమార్ పరిశీలించారుఎంపీపీ మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖ వారి ఆధ్వర్యంలో వారి నిధులు వినియోగించి నిర్మిస్తున్నారు.ఈ రోడ్ నిర్మాణ వ్యయం 40 లక్షలని తెలిపారు.ఈ రోడ్డు నిర్మాణ పనులను మంచి నాణ్యతతో వేయాలని త్వరగా పూర్తి చేయాలని అక్కడ ఉన్న గుత్తేదారుకి మరియు ఇంజనీరింగ్ అధికారి ఉపేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఉపేందర్ , రైతుబంధు సమితి అధ్యక్షుడు వేమారెడ్డి,మాజీ సర్పంచ్ శంకరన్న బిఆర్ఎస్ నాయకులు రామ్ రెడ్డి,తిమ్మప్ప గౌడ్, విరుపాక్షి రెడ్డి,సుభాన్ ఆంజనేయులు,పుల్లయ్య లింగన్న నరసింహ,రామకృష్ణ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నూరు శాతం లక్ష్యాలను సాధించాలి



నవ తెలంగాణ -ఊట్కూర్

ఆరోగ్య శాఖ సంబంధించిన అన్ని రకాల కార్యక్రమాలు నూటికి నూరు శాతం లక్ష్యాలను సాధించాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శైలజ అన్నారు. శనివారం ఊట్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శైలజ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆరోగ్యశాఖ సంబంధించిన అన్ని రకాల కార్యక్రమాలను నూటికి నూరు శాతం లక్ష్యాలను సాధించాలన్నారు. వైద్య సిబ్బందికి సూచించారు ప్రసవాల సంఖ్యను పెంచాలని వ్యాధి నిరోధక టీకాలను డ్యూ లేకుండా లబ్ధిదారులందరికీ వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వంశీ, ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్, గోవిందరాజు స్టాఫ్ నర్సులు రాజశ్రీ, భానుప్రియ ఫార్మసిస్ట్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

ప్రైవేటు వ్యక్తుల రికార్డును తొలగించాలని కలెక్టర్ కు ఫిర్యాదు

నవతెలంగాణ- ధరూర్

గద్వాల పట్టణంలోని ప్రభుత్వ భూమియందు సర్వేనెంబర్ 677 లోని ఇతర ప్రైవేటు వ్యక్తుల రికార్డును తొలగించాలంటూ పక్క పొలం యజమాని సి సూర్య గౌడ్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. గద్వాల పట్టణంలోని సర్వే నెంబర్ 677లో మొత్తం విస్తీర్ణం 9 ఎకరాల రెండు గుంటలు కలదు అని దీనికిగాను కే ఎల్ ఐ మెయిన్ కెనాల్ భూమి రెండు ఎకరాల 16 గుంటల ల్యాండ్ అక్రిజేషన్ కింద అయిందని, తదుపరి హౌసింగ్ బోర్డ్ కాలనీ కోసం నాలుగు ఎకరాల 25 గుంటలు ఉమాయాన్ పాషా ద్వారా రెండు ఎకరాల మూడు గంటల కుక్కల పెద్ద పుల్లన్న ద్వారా ల్యాండ్ అక్విజేషన్ చేసుకొని వారికి నగదు చెల్లించిందని తర్వాత కాలంలో కాలువ వెడల్పు కోసం పి జే పి కాలువ కోసం రెండు ఎకరాల 12 గుంటలను స్వాధీనం చేసుకొని నగదు హౌసింగ్ బోర్డ్ కి చెల్లించిందన్నారు. మొత్తం ల్యాండ్ 677 సర్వేనెంబర్ ప్రభుత్వ స్వాధీనంలోకి వెళ్లిందని, అయితే ప్రస్తుతం సర్వేనెంబర్ 677 లో ఇతర వ్యక్తులు పేరుమీద 10 ఎకరాల 31 గుంటల భూమి ధరణిలో చూపిస్తుందని కొంతమంది వ్యక్తులు రైతుబంధు ద్వారా నగదు తీసుకుంటున్నారన్నారు. కొంతమంది వ్యక్తులు రౌడీయిజంతో పక్కలో గల మా భూమి సర్వే నెంబర్ 676లోకి రావాలని చూస్తున్నారన్నారు. కావున దయచేసి రికార్డు పరిశీలించి ప్రభుత్వ భూమిలోని ప్రైవేటు వ్యక్తుల రికార్డును తొలగించాలంటూ జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి ఫిర్యాదు చేశారు. సర్వేనెంబర్ 677 ప్రభుత్వ భూమికి సంబంధించిన కేఎల్ఐ కాఫీ, హౌసింగ్ బోర్డ్ అవార్డు కాఫీ, బిజెపి అవార్డు కాఫీ, 1954- 55 సంవత్సరానికి సంబంధించిన కాసరా పహని, ప్రస్తుతం ధరణిలో గల 10 ఎకరాల 31 గుంటల రికార్డు కాఫీలను జతపరిచామని తెలిపారు. ఇట్టి కాఫీలను కలెక్టర్ కు అందజేశామని తెలిపారు.

ఆసుపత్రిని కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ - అయిజ

అయిజ మండల కేంద్రంలోని రెయిన్బో హాస్పిటల్ గాయానికి ఫెవికిక్ తో కుట్లు వేసిన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోషల్ మీడియా, లో ప్రణవ్ అనే బాలునికి కుట్లు ఫెవిక్విక్ తో వేశారని వచ్చిన న్యూస్ కు ఎంక్వయిరీ లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం నుండి డాక్టర్ సిద్దప్ప, డిప్యూటీ డిఎంహెచ్వో మరియు డాక్టర్ స్రవంతి ప్రోగ్రాం ఆఫీసర్ జిల్లా ఆస్పత్రి స్పెషలిస్టు డాక్టర్ శ్యామ్ పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విష్ణు చికిత్స చేసిన రెయిన్బో క్లినిక్ వెళ్లి డాక్టర్లు విచారించి ఆసుపత్రిని సీజ్ చేశారు తర్వాత పిల్లవాడి తండ్రిని కూడా విచారించి బాలుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ తిరుమల రెడ్డి మాస్ మీడియా అధికారి మధుసూదన్ రెడ్డి పీహెచ్సీ ఎం పి హెచ్ ఓ ఓబులేశ్వరయ్య పాల్గొన్నారు...